TIMES OF VARTHA (1-08-24)M_times of varha main (13-2).qxd 8/1/2024 5:59 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 01 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 08 | పేజీలు 09 | వెల : 6/-


# గవర్నర్‌గా జిష్ణుదేవ్ ప్రమాణ స్వీకారం..

- గవర్నర్‌గా జిష్ణుదేవ్ ప్రమాణ స్వీకారం చేయించిన హైకోర్టు సీజే అరాధే
- హాజరైన సీఎం రేవంత్‌రెడ్డి, భట్టి
- తెలంగాణ ప్రజలకు సేవచేసే అదృష్టం దక్కిందన్న కొత్త గవర్నర్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యంగ్ అండ్ డైనమిక్ లీడర్ అంటూ ప్రశంస
- ఘన స్వాగతం పలికిన సీఎం, సీఎస్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టారు. రాజ్‌భవన్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్ర మంలో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన గవర్నర్‌కు సీఎం రేవంత్ రెడ్డి, జస్టిస్ అలోక్ అరాధే పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా గవర్నర్‌ను వెంట తీసుకెళ్లి మంత్రులు, ఇతర ప్రముఖుల్ని పరిచయం చేశారు. పరిచయ కార్యక్రమం తర్వాత గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. సీఎం, మంత్రులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. ఆ తర్వాత ప్రముఖులతో కలిసి గవర్నర్ తేనీటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి, గవర్నర్ ముఖ్య సలహాదారు బుర్రా వెంకటేశం, బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణ మోహ న్‌రావు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. కాగా, ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గవర్నర్, సీఎం ధరించిన కండువాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రమాణ స్వీకారానికి ముందు జిష్ణుదేవ్ వర్మను రాజ్‌భవన్‌లో కలిసిన సీఎం రేవంత్ రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. వెంటనే గవర్నర్ తమ సాంప్రదాయం ప్రకారం రేవంత్ రెడ్డికి కండువా కప్పారు. సాధారణంగా సీఎంకు ఎవరైనా శాలువా, కండువా కప్పితే భద్రతా సిబ్బంది వెంటనే తీసేస్తారు. కానీ, ఇది తమ సంప్రదాయమని గవర్నర్ చెప్పడం, ఆయన కూడా ధరించి ఉండటంతో.. సీఎం కూడా కండువా ధరించే ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రూప్ ఫొటోలోనూ కండువాతోనే కనిపించారు. అంతకుముందు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయలో జిష్ణుదేవ్ వర్మకు సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు.



సీఎసతోపాటు డీజీపీ జితేందర్, త్రివిధ దళాల అధికారులు, ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

### యంగ్ అండ్ డైనమిక్ సీఎం రేవంత్‌రెడ్డి

గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం జిష్ణుదేవ్ వర్మ రాష్ట్ర ప్రజలకు సందేశం ఇచ్చారు. సమ్మిళిత, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడంలో తెలంగాణ పౌరులంతా చేతులు కలపాలని పిలుపునిచ్చారు. "విభిన్న సంస్కృతులు, సుసంపన్న వారసత్వం, ప్రకృతి అందాలకు నిలయం తెలంగాణ. ఇక్కడి ప్రజలకు సేవ చేసే అదృష్టం నాకు దక్కింది.

మిగతా 9లో..

# మీ తరపున పోరాడతాం

- రుణమాఫీ కాని వారు వివరాలు తెలియజేయండి
- నామమాత్రంగా మాఫీ..
- నిబంధనల వల్ల 70శాతం మందికి అందలేదు
- రాష్ట్ర ప్రభుత్వం.. శ్వేతపత్రం విడుదల చేయాలి
- మీ తరపున పోరాడతాం: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఏ గ్రామంలో ఎంత మంది రైతులకు రుణమాఫీ చేశారు? రైతుల వారీగా విడుదల చేసిన నిధులెన్ని? మొదటి, రెండో దశల్లో రుణమాఫీ పొందిన రైతుల వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏక కాలంలో రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్.. ఇప్పుడు దశలవారీగా అంటూ మాట మార్చిందని, అది కూడా నామమాత్రంగానే అమలు చేస్తోందని ఆరోపించారు. పలు నిబంధనలతో 70శాతం మంది రైతులకు అతీగతీ లేకుండా పోయిందన్నారు. రైతులకు అండగా నిలిచేందుకు కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని బుధవారం కిషన్‌రెడ్డి ప్రారంభించారు. రుణమాఫీ జాబితాలో లేని రైతులు, కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి కారణంగా నష్టపోతున్న అన్నదాతలు 88861 00097 నంబర్‌కు ఫోన్ చేసి తమ వివరాలు అందజేయాలని కిషన్‌రెడ్డి కోరారు. రైతు భరోసాతోపాటు పంటలకు రూ.500 బోనస్ కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ గ్రామాల్లో రచ్చబండ నిర్వహించాలని పిలుపునిచ్చారు. తమకు రుణమాఫీ ఎందుకు అమలు చేయడం లేదో చెప్పాలంటూ సీఎం రేవంత్‌కు రైతులు లేఖ లు రాయాలని కోరారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి.. వారికి న్యాయం జరిగేలా పార్టీ పోరాడుతుందని కిషన్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకం కారణంగా వేలాది మంది రైతులను బ్యాంకులు డీఫాల్టర్ల జాబితాలో చేర్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. "అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. కానీ, ఏ ఒక్కటీ అమలు చేయలేదు. ధరణితో నష్టపోయిన రైతుల సమస్యలు పరిష్కరిస్తామని గొప్పలు చెప్పారు. మాటలు కోటలు దాటాయి కానీ.. చేతలు మాత్రం సెక్రటేరియట్ దాటడం లేదు" అని ఆరోపించారు. మోసం చేయడం కాంగ్రెస్ నైజమని ధ్వజమెత్తారు. నిరుద్యోగ భృతి, పీఆర్సీ, ఏమైంది? బెల్ట్‌షాపులు ఎందుకు రద్దు చేయడం లేదు? జాబ్ క్యాలెండర్ ఏది? అని సీఎం రేవంత్‌ను నిలదీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గత బడ్జెట్ కంటే రూ.10వేల కోట్లు తగ్గించారని, విద్యా రంగానికి 7.60శాతం నిధులే కేటాయించారని విమర్శించారు. కాగా, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ విమర్శించారు.

# పార్టీ ఫిరాయింపులపై అధికార, ప్రతిపక్షాల మధ్య రగడ

- వెల్‌లోకి బీఆర్ఎస్ సభ్యులు, నిరసన
- సబితక్క నన్ను మోసం చేశారు : సీఎం
- పార్టీలోకి ఆహ్వానించడమే మోసమా : సబిత
- సభలో బైటాయించిన సబిత, సునీత, కోవా లక్ష్మి
- ద్రవ్య వినిమయ బిల్లుకు ఉభయ సభల్లో ఆమోదం
- నేటికి వాయిదా సబితమ్మ ఏడుపెందుకమ్మా సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అధికార, ప్రతిపక్షాల రభస మధ్య ద్రవ్యవినిమయ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. అలాగే శాసనమండలి సైతం ఆమోదిస్తూ తీర్మానం చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యులు పరస్పర ఆరోపణలు, విమర్శల నేపథ్యంలో బుధవారం అసెంబ్లీ వాడీవేడిగా జరిగింది. ఇరుపక్షాలు తీవ్రమైన వాగ్బాణాలతో సభను వేడెక్కించాయి. రెండుపక్షాలూ వ్యక్తిగత రాజకీయ దాడులకు దిగాయి. ప్రధానంగా సీఎం రేవంత్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మధ్య చోటుచేసుకున్న పార్టీ ఫిరాయింపుల వ్యవహారం తెలంగాణ అసెంబ్లీని కుదిపేసింది. ఆనక నిరసనలు, బైటాయింపుల దాకా వెళ్లింది. అనంతరం అసెంబ్లీ గురువారానికి వాయిదా పడింది. శాసనసభ సమావేశాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాక డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ద్రవ్యవినిమయ బిల్లును ప్రవేశపెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బిల్లుపై చర్చకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తిచూపుతూ కేటీఆర్ మాట్లాడటం పట్ల మంత్రులు అభ్యంతరం తెలిపారు. ఒకా నొక సమయంలో మంత్రులు, కేటీఆర్ మధ్య గొడవలా సభ సాగిం ది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చర్చలో జోక్యం చేసుకుని కేటీఆర్‌కు కౌంటర్ ఇచ్చారు. కాగా, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డిని ఉద్దేశించి సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో సభలో దుమారం రేగింది. గందరగోళం నెలకొనడంతో కొద్దిసేపు సభను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు. వాయిదా అనంతరం సబితకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టగా అందుకు స్పీకర్ నిరాకరించారు. దీంతో సభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. మహిళా ఎమ్మెల్యేలు స్పీకల్ వెల్‌కు ఎదురుగా బైటాయించారు. సభ్యుల ఆందోళనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లు శాసనసభ ఆమోదం పొందడం గమనార్హం. అసెంబ్లీలో పార్టీ ఫిరాయింపుల అంశంపైనా వాడీవేడి చర్చ జరిగింది. సబితా ఇంద్రారెడ్డి టార్గెట్‌గా ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ విమర్శలు గుప్పించారు. ఒకానొక సమయంలో సబిత కంటతడి పెట్టారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేశారంటూ ఆమె ప్రశ్నించా రు. '2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. ఆమె పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్‌లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండి నన్ను నిలబెట్టాల్సిందిపోయి పదవి కోసం సబిత పార్టీ మారారు" అంటూ భట్టి విమర్శలు గుప్పించారు. అంతకుముందు రేవంత్ మాట్లాడుతూ "నువ్వు కాంగ్రెస్‌లోకి వస్తే ముఖ్యమంత్రివి అవుతావని సబితక్క నాకు చెప్పారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయమని చెప్పి ఆమె మాత్రం టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారు. నన్ను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాలని

మిగతా 9లో..

# మట్టిదిబ్బలైన ఊళ్లు



9లో..

వాయనాడ్‌లో అంతకంతకూ పెరుగుతున్న మృతులు

ఇప్పటివరకు 250 మంది చనిపోయారని ప్రభుత్వం ప్రకటన

వాయనాడ్ : కేరళలోని వయనాడ్‌లో సంభవించిన కొండచరియల

# తక్షణమే క్షమాపణ చెప్పాలి



- అకారణంగా, అసభ్యంగా, హీనంగా మహిళలను సభలో అవమానించారు : కేటీఆర్
- మహిళా నేతలను ఏ ముఖం పెట్టుకొని వచ్చారంటూరా? భట్టీ.. ఎంత ధైర్యం?
- ఆడబిడ్డలపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా నేడు దిష్టిబొమ్మ దహనాలకు పిలుపు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'అకారణంగా, అసభ్యంగా, హీనాతిహీనమైనరీతిలో మహిళలను అవమానించిన రేవంత్‌రెడ్డి.. అన్‌ఫిట్ ముఖ్యమంత్రి! ఆ పదవికి తగడు' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 'ఈ అక్కలను నమ్ముకుంటే పార్టీని ముంచారు.. నన్ను ముం చారు.. రేపు నిన్ను కూడా నట్టేట ముంచుతరు.. ఇగ జూ బ్లీ బస్టాండ్‌లో కూసున్నట్టే' అంటూ రేవంత్‌రెడ్డి మాట్లాడడం హేయం, దారుణమని ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ఇది ఒక ముఖ్యమంత్రి స్థాయికి తగని మాట, ఇది ఒక్క సబితక్కకో, సునితక్కకో, లక్ష్మక్కకో జరిగిన అవమానం కాదు.. యావత్ తెలంగాణ ఆడబిడ్డలకు జరిగిన అవమానం! తక్షణమే రాష్ట్ర మహిళలకు రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. కేటీఆర్ బుధవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి అసెంబ్లీ మీ డియా పాయింట్ వద్ద మాట్లాడారు. 'ఎందుకు నోరు పారేసుకున్నడో తెలియదు.. కండకావరంతో మాట్లాడిన రేవంత్‌రెడ్డికి ఆడబిడ్డల ఉసురు తాకుతది' అంటూ ఫైర్ అయ్యారు. సబితక్క, సునితక్క, లక్ష్మక్క స్వశక్తితో ఎదిగారని, రేవంత్‌లాగా జిమ్మిక్కులతో పదవిలోకి రాలేదని, వీళ్లంతా ప్రజల్లో తిరిగి మూడు నాలుగుసార్లు గెలిచి వ చ్చారని, సబితక్క 5సార్లు గెలిచిన విషయాన్ని గుర్తుంచుకొని మాట్లాడాలని సూచించారు. మహిళలను పట్టుకొని నోటికొచ్చినట్టు వాగడం సరికాదని హితవుపలికారు. 'ఆడబిడ్డలను పట్టుకొని ఏ ముఖం పెట్టుకొని వచ్చారంటూరా? డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏ ధైర్యంతో అలా మాట్లాడుతున్నరు.. మరి మీరేముఖం పెట్టుకొని వచ్చారు?' అంటూ నిలదీశారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, తక్షణమే సీఎం, డిప్యూటీ సీఎం బేషరతుగా క్షమాపణలు చెప్పాలని

మిగతా 9లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

గురువారం,
01-08-2024



## పదవి విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి ఘనంగా వీడ్కోలు




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖలో జూలై 31న పదవి విరమణ పొందిన పోలీసు సిబ్బందికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగేనవార్ ఆధ్వర్యంలో వారికి ఘన సన్మానాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖలో 41 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి జానకంపేటలోని సి టి సి లో ఎస్సైగా విధులు నిర్వర్తించిన ఏ. దేవ్ రావు, పోలీస్ కంట్రోల్ రూమ్ నిజామాబాద్ లో 41 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఎస్సై డి. మహేందర్, పోలీస్ కంట్రోల్ రూమ్, నిజామాబాద్ 40 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఎస్. గ్యాన్ సింగ్, నిజామాబాద్ నగరంలోని టౌన్ 5 పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ గా విధులు నిర్వర్తించి నిజామాబాద్ పోలీస్ శాఖలో 34 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న ఏఎస్ఐ ఎం. సత్యానందం తమ పదవి విరమణ పొందారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చేతుల మీదుగా శాలువా, పూలమాలతో సత్కరించి ప్రశంస పత్రము, జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవివిరమణ చేయడం ఎంతో గొప్ప విషయమని ప్రశంసించారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని, మీరు డిపార్టుమెంట్ లో చేసిన సేవలు ఎంతో ఘనీయమని, పదవి విరమణ అనంతరము మీకు ఎలాంటి అవసరం వచ్చినా మీకు ఎల్లవేళల సహాయపడుతామని అన్నారు. పదవి విరమణ అనంతరం మీ కుటుంభ సభ్యులతో అయురారోగ్యాలతో ఉండాలని, మీ పిల్లల భవిష్యత్తుభాగుండాలని ఆకాంక్షించారు. ఈ వీడ్కోలు కార్యక్రమంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) బి. కోటేశ్వరరావు, ఎ.ఓ శ్రీనివాస్, ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు షకీల్ పాషా, పదవి విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన ప్రమాదం...




**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

తృటిలో ఆర్టీసీ బస్సు ప్రమాదం తప్పినట్లయింది. పరిమితికి మించి ప్రయాణికులు, విద్యార్థులు ప్రయాణించడంతో ఒక వైపునకు ఆర్టీసీ బస్సు వంగిపోయింది. బుధవారం బోధన్ ఆర్టీసీ బస్టాండ్ నుండి కోటగిరి మండలంలోని సుంకిని గ్రామానికి బయలుదేరిన ఎక్స్ప్రెస్ బస్సు పట్టణ బైపాస్ వద్ద నిలిచి పోయింది. ఒక వైపు వంగిన బస్సును గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కన నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది.సుంకిని గ్రామానికి బస్సుల సంఖ్య పెంచాలని ప్రయాణికులు డిమాండ్ చేశారు.


## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ




**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలం జైతపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ సభ్యుడు సూర్యరాజ్ ఆధ్వర్యంలో ఎడపల్లి మండల లయన్స్ క్లబ్ సభ్యులు ప్రాథమిక పాఠశాలలో 50మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి అధ్యక్షుడు మనోజ్, సభ్యులు మెర్సి, గంగిరెడ్డి, సూర్యనారాయణ,పుష్పలత,తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ లో ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

అంబులెన్సులో మహిళ ప్రసవించిన ఘటన బోధన్ మండలం సాలంపాడ్ గ్రామంలో చోటుచేసుకుంది. బోధన్ మండలం సాలంపాడ్ కి చెందిన గర్భిణీ మహిళ స్వరూప కి పురిటి నొప్పులు రావడంతో బుధవారం ఉదయం కుటుంబ సభ్యులు 108 అంబులెన్సుకు ఫోన్ చేశారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది గ్రామానికి చేరుకుని మహిళను బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలిస్తుండగా నొప్పులు ఎక్కువ కావడంతో సిబ్బంది సాధారణ ప్రసవం చేసి తల్లీబిడ్డలను కాపాడారు. వైద్య పరీక్షల కోసం తల్లి బిడ్డలను బోధన్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. అంబులెన్స్ పైలట్ ఆర్.తరుణ్ కుమార్, ఇ.ఎమ్.టి. మహేష్ కుమార్, ఆశవర్కర్ బేబీ లక్ష్మి లను మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలు

**ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్టు సిడిపిఓ జానకి..**



**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఎడపల్లి మండలంలో నేటి నుండి వారం రోజులపాటు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలపై గ్రామాలలో విరివిగా ప్రచారం చేయాలని,తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతీ తల్లికి తెలియజేయాలని ఐసిడిఎస్ బోధన్ ప్రాజెక్టు సిడిపిఓ జానకి అంగన్వాడి టీచర్లకు సూచించారు. బుధవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో నిర్వహించిన ఐసిడిఎస్ క్లస్టర్ సమావేశంలో తల్లిపాల వారోత్సవాలపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా సీడిపిఓ జానకి మాట్లాడుతూ... తల్లిపాల వారోత్సవాలలో బాగంగా ఏడు రోజులపాటు నిర్వహించే కార్యక్రమాలన్నీ తప్పని సరిగా నిర్వహించాలని ఆదేశించారు. ఐసిడిఎస్ రూపొందించిన వివిద అంశాలపై తల్లులకు అవగాహణ కల్పించాలని కోరారు.తల్లిపాల వల్ల తల్లిబిడ్డకు కలిగే ప్రయోజనాలను స్థానిక ఏఎన్ఎంలతో, ఆశాలతో కలిసి వివరించాలని కోరారు.ఈ సమావేశంలో మండలంలోని వివిద గ్రామాలకు చెందిన అంగన్వాడి టీచర్లు,ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయరాణి, తదితరులు పాల్గోన్నారు.

## నేడు ట్రైబల్ సంక్షేమ గురుకుల కళాశాలల్లో స్పాట్ అడ్మిషన్స్

**టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్**

మెదక్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎస్టీ కేటగిరీ ఖాళీల భర్తీ కోసం నేడు 1న గురువారం స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బి.వసుంధర ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీలో 13,బైపీసీ 3 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు.2024 పదో తరగతి పాస్ బాలికలు మాత్రమే అర్హులని తెలిపారు.అర్హత,ఆసక్తిగల విద్యార్థులు టీసీ, బోనాఫైడ్,కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల పోరాటం తాత్కాలికంగా వాయిదా

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

లిఫ్ట్ ఇరిగేషన్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చేపట్టిన పోరాటాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ. రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో జరిగిన చర్చల సందర్భంగా ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్, యూనియన్ మధ్య జరిగిన ఒప్పందం మేరకు రెండు రోజుల్లో రెండు నెలల వేతనాలను చెల్లించటంతో పాటు సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలని నిర్ణయం మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసి విధుల్లో చేరాలని నిర్ణయించినట్లు చెప్పారు. మూడు నెలల వేతనాల కొరకు భవిష్యత్తులో తీసుకునే నిర్ణయం మేరకు పోరాటాన్ని కొనసాగించాలని నిర్ణయించటం జరిగిందన్నారు. తిరిగి వచ్చే నెల 13వ తేదీన చర్చలకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ చర్చలలో కాంట్రాక్టర్ తరపున ప్రతినిధి రాజ్ కుమార్, రాజేష్, ఇరిగేషన్ అధికారుల తరపున ఈఈ రాజ్ కుమార్, కార్మికుల యూనియన్ తరపున యూనియన్ అధ్యక్షుడు రమేష్ బాబు, ఉపాధ్యక్షుడు గణేష్, నాయకులు కార్తీక్, సందీప్, బుచ్చన్న, ప్రవీణ్, కార్మికులు పాల్గొన్నారు.

## ఛలో అసెంబ్లీ ముట్టడి ఉద్రిక్తం

**అరెస్టు అయిన పి డి ఎస్ యు, పి వై ఎల్ జిల్లా నాయకులు**




**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ ముట్టడికి యత్నించిన నిజామాబాద్ జిల్లా పిడిఎస్యు, పివైఎల్ నాయకులను హైదరాబాద్ సిటీ పోలీసుల అరెస్టు చేశారు. దీంతో హైదరాబాద్ లోని అసెంబ్లీ ప్రాంతంలో ఉద్రిక్తతకు దారి తీసింది. విద్యారంగ సమస్యల పరిష్కరించాలని,జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర కమిటీల ఆద్వర్యంలో అసెంబ్లీని ముట్టడిని పోలీసులు అడ్డుకున్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కు చెందిన నాయకులు జన్నారపు రాజేశ్వర్, వనమాల సత్యం,కార్తీక్, ప్రిన్స్, భాస్కర్, రవీందర్, సాయినాథ్, రవీందర్, అక్షయ్ లను అసెంబ్లి వద్ద అరెస్టు చేసి షా ఇనాయత్ గంజ్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. అసెంబ్లి ముట్టడిలో వందలాది మంది పిడిఎస్యు, పివైఎల్ అరెస్టు చేశారు.

## ఈ బడ్జెట్ కార్పోరేట్లకు ధనవంతులకు అనుకూలంగా ఉంది

**బడ్జెట్లో మధ్యతరగతి మోసపోయింది**

**ఇన్సూరెన్స్ ఉద్యోగుల జాతీయ నాయకుడు కె. వి. ఎస్. ఎన్. రాజు**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రభుత్వం ప్రతిపాదించిన బడ్జెట్ కార్పొరేట్లకు, ధనవంతులకు అనుకూలంగా ఉందని, మధ్య తరగతిని పూర్తిగా విస్మరించిందని ఇన్సూరెన్స్ ఉద్యోగుల జాతీయ నాయకుడు కె. వి. ఎస్. ఎన్ రాజు అన్నారు. బుధవారం మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవనంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నాయకులు ఈవియల్ నారాయణ అధ్యక్షతన జరిగిన కేంద్ర బడ్జెట్ - మధ్యతరగతి పై ప్రభావం సెమినార్ కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయపు పన్ను చెల్లించే వారి సంఖ్య పెరుగుతూ దేశ ఆర్థికంలో 19% వాటా ఉందని, అదే పరిస్థితుల్లో కార్పొరేట్ల చెల్లించే పన్ను 17% వాటా ఉందని, ప్రభుత్వ విధానాల మూలంగా కోట్లు సంపాదించి పన్ను చెల్లించగలిగిన వారికి రాయితీలు, బడుగు బలహీన వర్గాల వారికి, మధ్యతరగతి వారినుంచి మాత్రం ముక్కు పిండి పన్నుల పేరుతో వసూలు చేస్తున్నారని ఆయన అన్నారు. క్యాపిటల్ గెయిన్స్ పైన కూడా పన్ను పెంచారని, కోట్లు రుణాలుగా తీసుకొని బ్యాంకులను మోసం చేసి దర్జాగా తిరుగుతున్న వారి నుంచి రూపాయి వసూలు చేయలేని స్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. ఈ బడ్జెట్లో రైతులకు, కార్మికులకు మొండి చేయి చూపించిందని, మహిళోద్ధరణ గురించి మాట్లాడే వారు కోటి మంది పనిచేస్తున్న స్కీం వర్కర్ల గురించి ఊసే లేదని, 40 సంవత్సరాలపాటు ప్రజల కోసం, ప్రభుత్వంలో పనిచేసిన ఈపీఎస్ పెన్షనర్లకు నెలకు రూ.2వేలు వస్తున్న వారి పెన్షన్ను మాత్రం రూపాయి కూడా పెంచలేదని అన్నారు. ఇలాంటివారు 60 లక్షల మంది పైగా ఉన్నారని, ఒక్క శాతం ఉన్న అంబానీ ఆదానీ లాంటి వారి ప్రయోజనాల కోసం ఈ బడ్జెట్ రూపొందించిందని అన్నారు. భారతదేశం నేడు ఒక కోటి 68 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని, ఈ డబ్బు ఎవరికోసం ఖర్చు పెట్టిందని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సెమినార్ లో ఉద్యోగ జిల్లా నాయకులు శ్రీధర్, శిర్ప హనుమాన్లు, మధుసూదన్, హుస్సేన్, రామ్మోహన్ రావు, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబటి కి ఘన సన్మానం..



**టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని**

మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన అంబటి శాంతయ్య కు ఘన సన్మానం చేసినారు.వెల్దుర్తి మండలం బండ పోసాని పల్లి గ్రామంలో జరిగిన సన్మాన సభలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్ మాట్లాడుతూ కేవలం పది నెలల కాలంలోనే 400 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖమ్మం జిల్లా నుంచి వచ్చి ఇక్కడ ప్రజల, విద్యార్థుల యొక్క మెప్పును పొందటం నిజంగా దేవుడిచ్చిన వరము లాంటిదని ఆయన తెలిపారు. ఎవరైతే విద్యా బోధనతో పాటు సమాజంలో భాగస్వాములు అవుతారో వారికి ఎప్పుడైనా గుర్తింపు ఉంటుందని ,అలాంటి వాడే శాంతయ్య సార్ అని ఆయన తెలిపారు .అందరితో , ఇటు అధికారులతోనూ, గ్రామస్తులతోనూ, తోటి ఉపాధ్యాయులతోనూ కలివిడిగా ఉండే శాంతయ్య నిజంగా ధన్యజీవులని ఆయన కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి సుదర్శన చారి , వివిధ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీతారాం ,నాగుల మేర, రరామ్ కిషన్ రావు ,మురళి మోహన్, శ్రీధర్, శ్రీనివాసరావు, అమీరుద్దీన్ ,వెంకటేశ్వరరావు, రాయప్ప ,రాష్ట్ర యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి చావ రవి, రాష్ట్ర పిఆర్టియు నాయకులు సుంకర కృష్ణ ,సంగమేశ్వర రావు ,ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు మహేశ్వర్ రెడ్డి, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు, రాజగోపాల్ గౌడ్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిద్ధరాం గౌడ్ ,విద్యా కమిటీ చైర్మన్ రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు నరేందర్ రెడ్డి, నారాయణ ,వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, కుటుంబ సభ్యులు పద్మ ,నరేంద్ర కుమార్, రాజేంద్రప్రసాద్, రంజిత ,శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు సన్మాన గ్రహీత అంబటి శాంతయ్య దంపతులను అధికారులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల ఎదుట టీజీవీపి నాయకుల ధర్నా..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి లో గల ఇందూర్ మోడల్ స్కూల్ ఎదుట బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీజీవీపీ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి కళ్యాణ్, డివిజన్ అధ్యక్షుడు నాగేష్ లు మాట్లాడుతూ ఇందూర్ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సాయిరాం తప్పిపోయి నేటికీ ఐదు రోజులు గడుస్తుందని, అయిన విద్యార్థి ఇంకా దొరకపోవడనికి కారణాలు ఏంటి అని పాఠశాల నిర్వాహకులను వారు ప్రశ్నించారు. పాఠశాల యాజమాన్యం సరైన విధంగా విద్యార్థులపై శ్రద్ధ చూపి ఉంటే విద్యార్థి తప్పిపోయి ఉండేవాడు కాదన్నారు. తప్పి పోయిన విద్యార్థి ఆచూకీ తెలిసే వరకు పాఠశాల యాజమాన్యం గాలింపు చర్యలు చేపట్టి విద్యార్థి ని తల్లితండ్రులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. పాఠశాలపై కేసు నమోదు చేసి విచారణ జరపాలన్నారు. విద్యార్థి తప్పిపోవడానికి కారణమైన పాఠశాలను సీజ్ చేసే వరకు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శశిధర్, నిఖిల్ , శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-08-2024
3

# నేరాల నియంత్రణకే పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



నేరాలను నియంత్రించేందుకే పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ తెలిపారు. రామగుండం కమీషనర్ ఎం శ్రీనివాస్ ఐపిఎస్ ఐజి, ఆదేశాల బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని కాసీపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడీ తండ(కే) గ్రామంలో బుధవారం మందమర్రి సీఐ కే.శశిధర్ రెడ్డి, కాసీపేట, మందమర్రి, దేవపూర్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ లు, సిబ్బంది, స్పెషల్ పార్టీ ఫోర్స్ మొత్తం 40 మంది పోలీస్ సిబ్బందితో పోలీస్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ మాట్లాడుతూ, ప్రజల రక్షణ, భద్రత పోలీసుల బాధ్యత అని, సమీపంలో ఎవరైనా కొత్త వ్యక్తులు నివాసం ఉన్న, సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత చెడు అలవాట్లకు ముఖ్యంగా గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసలుగా మారి, తమ జీవితాలను పాడు చేసుకోకూడదని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకూడదన్నారు. గ్రామ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లేదా 100 కాల్ చేయాలని సూచించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు అధికమయ్యాయని మోసగాళ్ల ఫోన్ కాల్స్, సందేశాలు, వాట్సప్ లింకులు, కాల్స్ ల పట్ల అప్రమత్తంగా ఉండి,స్పందించకూడదని తెలిపారు.

ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. గ్రామంలో మరింత రక్షణ కొరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలు ఏర్పాటుకు పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలు తప్పవ న్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదల నివారణ, ఆత్మహత్య లు, లైంగిక వేధింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాలపై అదేవిధంగా వివిధ చట్టాలపై ప్రజల ను చైతన్యం చేస్తూ, షీ టీం, డయల్ 100 గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరి ఆధార్ కార్డు, గుర్తింపు పత్రాలు పరిశీలించడం తోపాటు, ద్విచక్ర వాహనాలు, ఆటోల ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్‌లను తనిఖీ చేశారు. అదేవిధంగా సరైన ధృవపత్రాలు లేని, నెంబర్ ప్లేట్లు లేని 35 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను గుర్తించి, వాటిని అక్కడికక్కడే సరి చేయించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి, కాసీపేట, మందమర్రి, దేవపూర్, బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ లు, సిబ్బంది, స్పెషల్ పార్టీ ఫోర్స్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళోత్సవ్ - 2024 పోస్టర్ ఆవిష్కరించిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానందం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆగస్టు 17న నిర్వహించనున్న యువ కళోత్సవ్ - 2024 కార్యక్రమ పోస్టర్లను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యానంద్ ఆవిష్కరించారు. నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాబు ఆధ్వర్యంలో బుధవారం గుత్ప లోని టి పి అర్ ఎం పాఠశాలలో జిల్లా స్థాయి సాంస్కృతిక కార్యక్రమానికి సంబంధించి పోస్టర్లను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు నిత్యా నందం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ.. నిజామాబాద్ డిస్ట్రిక్ట్ డాన్స్ అసోసియేషన్, తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ప్రధానంగా కళలు, సంస్కృతి సంప్రదాయాలు, దేశ భక్తి నేటి యువతలో పెంపోందించే దిశగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని, పాఠశాల తరుపున తోడ్పాటు అందిస్తామని నిత్యా నందం అన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి తోట సతీష్,గౌరవ సలహాదారులు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు,పసునూరి వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు తోట ప్రశాంత్,ఈ.సి మెంబర్ సిద్దు, చందు, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై విద్యార్థులకు అవగాహన

### విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి సబ్ ఇన్‌స్పెక్టర్ జి.స్వప్న




టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

చంద్రుగొండ మండలం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జీ.స్వప్న ఆధ్వర్యంలో కొత్త చట్టాలు, మాదకద్రవ్యాలు అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల పిల్లలు కు, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలని ఆటలకు, దూరంగా ఉండాలని ఉన్నత చదువులు చదివి మి తల్లి,దండ్రులు లకు పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు అలాగే అత్యవసర సమయంలో వందకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అటువంటి వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రుగొండ సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రిన్స్ పాల్ సిస్టర్ లత, వైస్ ప్రిన్సిపాల్ లూర్థు పాఠశాల సిబ్బంది,పోలీస్ సిబ్బంది అశోక్,రాంబాబు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఎంపీడీవో

- రోగుల పట్ల వైద్యులు స్నేహపూర్వకంగా ఉండాలి

- ఎంపీడీవో బి అశోక్

టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ



ఆస్పత్రికి వివిధ రోగాలతో వచ్చిన ప్రజలతో ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, స్నేహపూర్వకంగా ఉండి వారికి వైద్యసేవలు అందించాలని చంద్రుగొండ ఎంపీడీవో బి అశోక్ సూచించారు. బుధవారం చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీవో బి అశోక్ ఆకస్మికంగా సందర్శించారు.ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సౌకర్యాలు గురించి ప్రజల నుంచి నేరుగా తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వచ్చే రోగుల పట్ల స్నేహపూర్వకంగా ఉండి వైద్య సేవలు అందించాలన్నారు.అలాగే గ్రామాల్లో జ్వరాలు వ్యాప్తి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అక్కడ వైద్య సేవలు అందించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఆస్పత్రి ప్రాంగణంలో వర్షపు నీరు నిలవడంతో వెంటనే స్పందించిన ఆయన పంచాయతీ నిధుల ద్వారా కంకర్ చిప్స్ పొడి పోయించి చదును చేయించారు. ఆసుపత్రిలో ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేశారు,రావికంపాడు ఉపకేంద్రంలో విద్యుత్ వైరు చోరికి గురికావడంతో ఉపకేంద్రంలో సరఫరా నిలిచిపోయింది.ఈ విషయం సర్వీస్ వైరుని కొనుగోలు చేసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా,హెల్త్ సూపర్వైజర్స్ సుమతి,బుజ్జమ్మ,హెడ్ నర్స్ లావణ్య, ఫార్మా సిస్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఎల్ టి కిరణ్,కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంత్, పాల్గొన్నారు.

## అనుమానస్పద మృతిని ఛేదించిన పోలీసులు




టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

తేదీ 20.07.2024 నాడు ఉదయం 10 గంటల సమయములో తన తండ్రి లక్ష్మణ్ గోండా ఋణామాఫీ డబ్బులు పడ్డ ఏమో బ్యాంక్కి వెళ్ళి చూసుకొని వస్తాను అని మోఘ గ్రామములోని తన ఇంటి నుండి వెళ్ళిగా ,తేదీ 21.07.2024 రోజు సలబత్పూర్ బ్రిడ్జ్ దగ్గర అనుమానస్పదంగా మృతి చెంది పడి ఉన్నాడు అని బారిగే అశోక్ మద్నూర్ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు చేయగా ,మద్నూర్ పోలీస్ వారు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినారు. దర్యాప్తులో భాగంగా సాక్షులని విచారించి మరియు సాంకేతికత సాహాయం తో అనుమాన్సపదంగా తిరుగుతున్న ర్యపనవారి సాయిలు ను విచారించగ ,అతను మద్యానికి బానిస ఐనను అని ,అట్టి మద్యానికి డబ్బులు లేక 20.07.2024 రాత్రి పది గంటల సమయం లో ఒంటరిగా ఉన్నలక్ష్మణ్ గోండా ను కొట్టి అతని దగ్గర ఉన్న1000/- డబ్బులు తీసుకొని పారిపోతుండగా అతను పోలీస్ లకి చెబుత అని అరవడం తో ,అతన్ని రాయి తో కొట్టి చంపినవిషయం ఒప్పుకున్నాడు. అట్టి హత్య చేసిన ర్యపనవారి సాయిలును అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపినట్టు బిచ్కుంద నరేష్ తేలిపినరు.

## ఘనంగా మడలమ్మ అమ్మవారి కి బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ రజకుల వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని యాపల్ ప్రాంతంలో బుధవారం రజకులు, భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా మడలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మడలమ్మ అమ్మవారి బోనాల జాతరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా రజకులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై , ఎంతో భక్తిశ్రద్ధలతో మడలమ్మ అమ్మవారికి బోనం సమర్పించుకొని, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు దురిశెట్టి రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు ముసక చందర్, కోశాధికారి జంగంపల్లి సంపత్, కమిటీ సభ్యులు రాంచందర్, ముక్కర కుమార్, మామిడి రామచందర్, మారం సమ్మయ్య, నాంపల్లి మల్లయ్య, ముస్కా రమేష్, ఇంద్ర రాజు, కల్లేపల్లి సుగుణ, మారం సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాలను అణువణువున పరిశీలిస్తున్న కేంద్ర బృందం

### 3వరోజు పలు ప్రభుత్వశాఖల పరిశీలన

### రైతు బంధు బీమా పథకాలపై ప్రత్యేక అభిప్రాయ సేకరించిన కేంద్రం




టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సెంట్రల్ సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం ఉత్తమ గ్రామాల సందర్శనలో భాగంగా మూడవరోజు వర్ధన్నపేట మండలం ఇల్లందలో వ్యవసాయ మార్కెట్ ను సందర్శించారు. రైతు వేదిక రైతులతో సమావేశమై రైతు బంధు, రైతు బీమా పథకాలపై రైతులతో మాట్లాడారు. మార్కెట్ నిర్వహణపై పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. గత సంవత్సరం కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. 436 మంది రైతుల నుండి 17వేల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు ఏపీఎం వేణు తెలిపారు. అంగన్వాడీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతోపాటు, వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. సాయంత్రం జెడ్పీసీఈఓ రామ్ రెడ్డితో కలిసి సీనియర్ సిటిజన్ లను కలిసి గ్రామ చరిత్ర (పూర్వపరాలను) ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్శనలో వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, ఎంపీఈఓ ధనలక్ష్మి, ఏపీఎం వేణు, ఏవో సాగరిక, సీసీ గోలి కొమరయ్య, ఈసీ రాజు, ఏఈఓ చందన, మార్కెట్ సెక్రటరీ ఎం.శ్రీనివాస రాజు, పంచాయతీ కార్యదర్శి రామారావు, మాజీ సర్పంచ్ పెంచికల కుమారస్వామి, వివోఏలు శోభ, స్రవంతి, రమ్య, రమ, ఏఎన్ఎంలు, ఆశ అంగన్వాడి కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియాలో 75శాతం బొగ్గు ఉత్పత్తి

### ఏరియా జిఎం ఏ మనోహర్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలో జూలై మాసంలో 75శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జులై నెలలో ఏరియాలో సాధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం గురించి వివరించారు. జూలై మాసంలో ఏరియాలోని కేకే 5 గని 93శాతం, కాసీపేట గని 65శాతం, కాసిపేట-2 గని 68శాతం, శాంతిఖని గని 34శాతం,కేకే ఓసిపి 57శాతం, ఆర్కే ఓసిపి 138శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వివరించారు. జూలై నెలలో భూగర్భ గనుల ద్వారా 68శాతం ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 77శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. వార్షిక లక్ష్యసాధనలో జూలై మాసం వరకు ఏరియా 75 శాతం లక్ష్యాన్ని సాధించిందన్నారు. జులై మాసంలో భారీ వర్షాలు ఉన్నప్పటికీ ఏరియాలోని ఆర్కేపి ఓసిపి గని మాత్రమే 138శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని,ఆర్కేపి ఓసిపి గని అధికారులకు,సూపర్వైజర్లకు,ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఆర్కే ఓసిపి గనిని ఆదర్శంగా తీసుకొని, మిగిలిన గనులు సైతం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కోరారు. జూలై మాసంలో వర్షాభావ ప్రభావంతో ఓసిపి గనులలో ఉత్పత్తి కుంటుపడిందని, ఆర్కే ఓసీపీలో 22 రోజులు, అదే విధంగా కేకే ఓసిపి లో 22 రోజులు వర్షాలు వలన పూర్తిగా బొగ్గు తీయలేని పరిస్థితి ఏర్పడిందని, వర్షాల ప్రభావంతో ఆర్కే ఓసి లో 33 షిఫ్ట్ లు, కేకే ఓసీలో 48 షిఫ్ట్ లు నష్టం జరిగిందని వివరించారు. ఏరియా ఏప్రిల్ 2024 నుండి జూలై 2024 వరకు 81 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా తమ విధులు నిర్వహిస్తూ, ఏరియాకు వంద శాతం రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తిని గాయపరచిన కేసులో 25,000జరిమానా..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

వ్యక్తిని గాయపరచిన కేసులో బాధితునికి 25,000రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బోధన్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దేవన్ అజయ్ కుమార్ బుధవారం తీర్పు వెల్లడించారు. బోధన్ కోర్టు లైజనింగ్ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం 12 నవంబర్ 2023న ఫిర్యాదురాలు ఎర్రోళ్ల సునీత ఇచ్చిన ఫిర్యాదు 11నవంబర్ 2023 సాయంత్రం తన కుమారులు, ఇంటి ఎదురుగా ఉన్న రమేష్ పిల్లలు కలిసి ఒకరినొకరు కొట్టుకుంటున్నారని, అందుకు తన భర్త యాదవరావు వారిని ఎందుకు గొడవ పడుతున్నావని ప్రశ్నించి, గ్రామంలో ఉన్న బాబు జగ్జీవన్‌రావు విగ్రహం వద్దకు వెళ్లిపోయాడు. ఆ తర్వాత రమేష్ తన మనసులో ఉన్న పగను పెంచుకుని చంపాలనే ఉద్దేశ్యంతో గొడ్డలితో యాదవరావు తల ఎడమ వైపు కొట్టడంతో యాదవ రావు కు గాయాలయ్యాయి. వెంటనే ఫిర్యాదురాలు యాదవ్‌రావును బోధన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించడం జరిగింది. రమేష్ తన భర్తపై హత్యాయత్నానికి యత్నించాడని చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సునీత ఫిర్యాదు చేయడంతో కోటగిరి ఎస్సై సందీప్ కేసు నమోదు చేసుకుని, పూర్తి దర్యాప్తు చేసి బోధన్ కోర్టులో చార్జిషీటు దాఖలు చేయడం జరిగింది. పోలీసు, సాక్షుల తరపున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డాక్టర్ పి.సమ్మయ్య కేసును వాదించారు. కేసు పూర్వపరాలు పరిశీలించిన బోధన్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దేవన్ అజయ్ కుమార్ తీర్పును వెల్లడించారు. సదరు వ్యక్తిని గాయపరిచినందుకు బాధితునికి 25,000 రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఒకవేళ చెల్లించలేని పక్షంలో మూడు నెలల సాధారణ జైలు జీవితం అనుభవించాలని పేర్కొన్నారు. ఈ కేసులో ఎస్ఐ సందీప్, రుద్రూర్ సీఐ జయేష్ రెడ్డి, ఏసీపీ శ్రీనివాస్, బోధన్ కోర్టు లైజనింగ్ అధికారి శంకర్, బాకర్ హుస్సేన్ సహకరించారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-08-2024
4

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

విద్యార్థినులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకొని, దాని వైపు శ్రమించి, మంచి ఉన్నత స్థానంలో నిలవాలని మండల ప్రత్యేక అధికారి ఎండి ఖాసీం తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలను సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువులపైనే దృష్టి పెట్టాలని, తల్లిదండ్రుల శ్రమను గుర్తించాలని సూచించారు. అనంతరం పాఠశాల పనితీరును, వసతులను పర్యవేక్షించారు. పాఠశాల విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ నందు సాధిస్తున్న ఫలితాలు తెలుసుకొని, పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డిని, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, ఇతర ఉపాధ్యాయులు ప్రణీత, స్వప్న, రమ్యశ్రీ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పరిరక్షణకు ఎల్లవేళలా పోరాటం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల హక్కుల రక్షణ, సింగరేణి పరిరక్షణ కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్(ఏఐటీయూసీ)యూనియన్ ఎల్లవేళలా పోరాడుతూనే ఉంటుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. ఏరియాలోని కేకే 5 గని పై బుధవారం గని ఇంచార్జ్ కంది శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా 2023- 24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన కార్మికులందరికీ అభినందనలు తెలిపారు. సింగరేణి కార్మికులందరూ సమిష్టి కృషి తో సింగరేణికి లాభాలు తెస్తుంటే, యాజమాన్యం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. కార్మికుల సంక్షేమం, రక్షణ విషయంలో యాజమాన్యం కార్మికులను అనేక ఇబ్బందులకు గురిచేస్తుందని, ఇకనైనా యాజమాన్యం తన వైఖరి మార్చుకొని, కార్మిక సంక్షేమ విషయంలో ముందుండాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేట్ పరం చేయాలని కుట్రలు చేస్తుందని, దానిని వ్యతిరేకించవలసిన రాష్ట్ర ప్రభుత్వ సైతం ప్రైవేటీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి మద్దతు పలకడం సిగ్గుచేటు అని అన్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటాలకు అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో భూగర్భ గనులు ఒక్కొక్కటి మూతపడుతుంటే యాజమాన్యం మాత్రం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. యాజమాన్యం ఇప్పటికైన కళ్ళు తెరుచుకుని నూతన భూగర్భ గనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులకు అందజేయాల్సిన సీఎంపిఎఫ్ చిట్టీలు ఇవ్వడం లేదని, సరైన సమయంలో కార్మిక సీఎంపిఎఫ్ వివరాలు కార్మిక తెలియకపోవడం వలన కార్మికులు అయో మయానికి గురవుతున్నారన్నారు. ఇకనైనా యాజమాన్యం ప్రత్యేక చొరవ తీసుకుని కార్మికులకు సీఎంపిఎఫ్ చిట్టీలు అందజేయాలని కోరారు. సిఐటియు నాయకులు ఏఐటీయూసీ యూనియన్ పై అనవసరంగా, అసత్య ప్రచారం చేస్తుందని, ఇప్పటికైనా సిఐటియు నాయకులు తమ విధానం మార్చుకోకపోతే కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని తెలిపారు. కోలిండియా మాదిరిగా సింగరేణి సైతం పెర్క్ పై ఐటిని యాజమాన్యమే తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి యూనియన్‌కు గుర్తింపు పత్రం ఇవ్వకుండా యాజమాన్యం కాలయాపన చేస్తుందని, వెంటనే గుర్తింపు పత్రం ఇవ్వాలని కోరారు. గుర్తింపు పత్రంలో విషయంలో యాజమాన్యం కాలయాపన చేస్తే ఉద్యమం తప్పదని తెలిపారు. సింగరేణిలో పెండింగ్ కార్మిక సమస్యలు త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, ఉపాధ్యక్షుడు గోవిందుల రమేష్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి ప్రేమ్ లాల్, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ విక్రమ్ సింగ్, మైనింగ్ స్టాఫ్ ఇంచార్జ్ నాగేశ్వర్ నాయక్, పిట్ కమిటీ సభ్యులు సట్ల కొండయ్య, గుమ్మడి సంపత్, జువ్వాజి శ్రీనివాస్, ఆంథోనీ దినేష్, సుంకరి గట్టయ్య, గోత్త గిరిప్రసాద్, భూక్యా తిరుపతి, సాదుల సంపత్, గాజ హేమచందర్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాముని చెరువు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ రీడింగ్ రూమ్ సమీపంలో బుధవారం పట్టణ ప్రజలకు, వాకర్లకు సుమారు 100 మొక్కలను పంపించేశారు. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని సూచించారు. విరివిగా మొక్కలు పెంచి, పచ్చదనాన్ని పెంపొందించాలని, దీంతో భావితరాలకు పర్యావరణ రక్షించిన వారమవుతామని తెలిపారు. అనంతరం పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జెల్లి వెంకటయ్య, సోము యాడ్స్ అధినేత, అసోసియేషన్ సలహాదారులు నీలి శ్రీనివాస్, కార్యదర్శి పుప్పి రాంరెడ్డి, జి సత్యనారాయణమూర్తి, మాజీ సిటిఓ రవీందర్, ఓడ్నాల సత్యనారాయణ, కమల మనోహర్ రావు, న్యాయవాది వై రామకృష్ణ, కెపీ రాజ్, ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరిద్దాం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వృత్తులు వేరైనా బీసీల అందరి నెత్తురు ఒక్కటేనని, దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని విస్తరిద్దామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండల్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. 9వ అఖిల భారత ఓబిసి జాతీయ సదస్సు కరపత్రాలను సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఆగష్టు 7న బిపి మండల్ డే సందర్భంగా పంజాబ్ రాష్ట్రం అమృత్ సర్ లోని ద గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ హాల్, కన్వెన్షన్ సెంటర్, గురునానక్ దేవ్ యూనివర్సిటీలో నిర్వహించూ చారిత్రాత్మక తొమ్మిదవ జాతీయ ఓబీసీ మహాసభకు సమస్త బీసీలందరూ కదిలి రావాలని కోరారు. ఢిల్లీ కోట మీద బీసీ జెండా ఎగరేసే వరకు బీసీలందరూ కలిసి నడుము కట్టాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, గౌరవ అధ్యక్షుడు బొలిశెట్టి రాజయ్య, ఉపాధ్యక్షుడు జాడ క్రాంతికుమార్, కోశాధికారి వొద్దం సాగర్ బాబు,మీడియా ఇంచార్జ్ ఎండి హుస్సేన్,నాయకులు ఎండి సలాం, రామసాని శేఖర్, కార్యదర్శులు మహారాజ్ సంపత్, ముత్తోజు రాజు, యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటీకరణకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం

### ప్రైవేటు వారికి అనుకూల జీఓ ను వ్యతిరేకించండి

### ఎస్సీఈయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం బొగ్గు గనుల ప్రైవేటీకరణకు కొమ్ముకాస్తుందని, ప్రైవేటు వారికి గనుల కేటాయింపు అవరోధాలను సులభతరం చేసిన జీఓ ను కార్మిక వర్గం వ్యతిరేకించాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు బుధవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి పరిధిలోని కోయగూడెం ఓసి 3, సత్తుపల్లి ఓసి 3 బొగ్గు గనులను ప్రైవేటు వారికి కేటాయించడానికి ఆటంకాలను తొలగిస్తూ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం సవరణ ద్వారా చేయడానికి సత్తుపల్లి ఓసి అవంతిక కంపెనీకి ఆక్షన్ లో వచ్చింది, కానీ ప్రారంభించడానికి ఉన్న ఆటంకమైన ఓబి పోయటానికి స్థలం లేక ఇన్ని రోజులు పనులు నిలిచిపోయాయని, పక్కనే ఉన్న సింగరేణి యాజమాన్యం భూమి ప్రైవేటు వారికి ఇస్తే తప్ప ఓసి 3 నడిపే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. ఓబి పోయడానికి సరైన స్థలం లేనందున ఆ గనిని సింగరేణికి కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది. అదే విధంగా లాగే కోయగూడెం ఓసి 3 గని 1/70 యాక్ట్ లో ఉండటం వల్ల ఆ పగనిని ప్రారంభించడానికి సైతం అరబిందో ఫార్మా కంపెనీ ప్రైవేటు వారికి ఆటంకంగా ఏర్పడింది. ఈ రెండు బొగ్గు గనులు సింగరేణికే వస్తాయని సింగరేణి యాజమాన్యం సైతం కేంద్ర ప్రభుత్వానికి అనుమతుల కోసం దరఖాస్తు చేసుకొని ఉన్నది. ఆ రెండు గనులపై ఆటంకాల రీత్యా సింగరేణికి వస్తాయని, సిఐటియు గా తాము, మిగతా వారందరూ భావిస్తున్న నేపథ్యంలో ఆ ఉన్న ఆటంకాలను బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చట్ట సవరణ ద్వారా జులై 29, 2024న జిఓ జారీ చేసిందని, ఇది దుర్మార్గమైన చర్య అని తెలిపారు. తెలంగాణలో ఉన్న అతిపెద్ద పరిశ్రమ అయినా సింగరేణి పట్ల దుర్మార్గంగా బిజెపి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటాన్ని సిఐటియుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి, ఇటువంటి ప్రమాదకరమైన, సింగరేణికి గుదిబండగా మారిన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకునే వరకు, అన్ని పార్టీలను, అన్ని యూనియన్ ఐక్యం చేసి, ఈ ప్రమాదాన్ని నివారించేందుకు ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. అదేవిధంగా తెలంగాణలో ఉన్న బిజెపి నాయకులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి, సింగరేణికి రాబోయే ప్రమాద నివారణకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

## ట్రస్మా బలోపేతానికి కలిసికట్టుగా పని చేయాలి

### ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక సభ్యులు కలిగిన ట్రస్మా సంఘం సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తూ, కలిసికట్టుగా పని చేయాలని తెలంగాణ రికగ్నైంట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్ రావు సూచించారు. జిల్లా నూతన అధ్యక్షునిగా సిద్దయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏనుగు శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో నిర్వహించిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, వారికి నియామక పత్రాలు అందజేసి, అనంతరం వారిని ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల మంది ఉపాధ్యాయులకు బడ్జెట్ పాఠశాల ద్వారా ఉపాధినిస్తున్నామన్నారు. బడ్జెట్ పాఠశాల బలోపేతం కోసం వివిధ కార్యక్రమాలను చేపడానికి ప్రతిపాదనలు జరుగుతున్నాయని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారులు జిల్లాలో సంఘం బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అత్యధికంగా ప్రైవేట్ పాఠశాలలు, కరస్పాండెంట్ లు సభ్యత్వం తీసుకునే విధంగా కృషి చేయాలన్నారు. అన్ని బడ్జెట్ పాఠశాలలో పటిష్టం కావడానికి మోటివేషన్ తరగతులు నిర్వహించాలని సూచించారు. ట్రస్మా ఆధ్వర్యంలో ట్రస్మా టీవీ, మ్యాగజిన్ ద్వారా విద్యా వ్యవస్థకు సంబంధించిన కార్యక్రమాలు, ట్రస్మా కార్యక్రమాలు ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలు త్వరలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర ముఖ్య సలహాదారులు యాదగిరి శేఖర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి యాదగిరి, కోఆర్డినేటర్ వామన్ రావు, ఉపాధ్యక్షులు డానియల్ రాజు, కార్యవర్గం సభ్యుడు సత్యనారాయణ, మాజీ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రావు, మాజీ కోశాధికారి శరత్ కుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆదినాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పద్మ చరణ్, జిల్లా నాయకులు, వివిధ మండలాల కరస్పాండెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం





### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

కొల్చారం మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బుదవారం వారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పర్యటించారు.గ్రామంలో పర్యటిస్తూ ప్రజలతో పరిశుభ్రత కార్యక్రమాలపై వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూఈ గుంతల లో మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి అని ఆయన అన్నారు.నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వ్యాప్తిని అరికట్టడానికి కిరోసిన్, క్రూడ్ ఆయిల్ ను చల్లడం ద్వారా దోమలను నివారించవచ్చని ఆయన చెప్పారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు మలేరియా,చికెన్ గున్యా తదితర వ్యాధులు రాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో నీటి నిలువలు లేకుండా, పరిశుభ్రంగా ఉంచుకోవలాన్నారు.ఇంటి పరిసరాలలో పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పగిలిన సీసాలు, ప్లాస్టిక్ కవర్లు, వాడిన టీ కప్పులు, ఇతర నీటి నిలువలు గల చిన్న పాత్రలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. వారానికి ఒక సారి నీటి పాత్రలను శుభ్రపరచి నీటిని నింపుకోవాలనీ, ఇండ్ల లో వాడే కూలర్స్, ఫ్రీజ్, ఏ సీ లలో నీరు నిల్వ లేకుండా ఎపటికప్పుడు శుభ్రపరచుకొని జాగ్రత్త పడాలన్నారు. నిల్వ ఉన్న నీటిలో లార్వాను గుర్తించి ఇలాంటి వాటివల్ల సీజనల్ వ్యాధులు వస్తాయని ఇలాంటి వాటిని నిర్మూలించాలని అధికారులకు సూచించారు జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పాడుబడిన బావులను, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను తొలగించాలని, మలేరియా, డెంగీ ,టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు పొంచి ఉండే ప్రమాదం ఉన్నందున అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరీక్షలు జరిపించాలని అన్నారు. వ్యక్తిగత పరిసరాల శుభ్రత పాటించాలని కాచి చల్లార్చిన నీటి మాత్రమే తాగాలని తెలిపారు. ప్రజల్లో సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలన్నారు.అల్పాహారం వేడి చేసిన భోజనం తీసుకోవాలన్నారు. నిలువ చేసిన పదార్థాలు బయట తినుబండాలకు దూరంగా ఉండి ప్రజల ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే ఓసిపి ప్రభావత ప్రాంతమైన దుబ్బగూడెం నిర్వాసిత గ్రామ ప్రజల అన్ని సమస్యలు పరిష్కరిస్తామని బెల్లంపల్లి ఆర్డీవో బి హరికృష్ణ, సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ లు హామీ ఇచ్చారు.బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో దుబ్బగూడెం గ్రామ అభివృద్ధి, సౌకర్యాలు, ఆర్ అండ్ ఆర్ డబ్బులు చెల్లింపు, ప్లాట్ల కేటాయింపు, విద్యుత్, నీటి సౌకర్యం, రోడ్లు తదితర అంశాలపై గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్లాటు కేటాయింపు కాని వారికి అర్హత కలిగిన వారికి త్వరలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ డబ్బులు త్వరలోనే అందజేస్తామన్నారు. నిర్వాసిత గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకారం అందిస్తామని, అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి రమేష్, సివిల్ డీజిఎం శ్రీనివాసులు, సివిల్ డివైఎస్ఈ జయప్రకాష్, ఏరియా వర్క్ షాప్ ఎస్సి ఈ కృష్ణారెడ్డి, ఎస్టేట్ అడిషనల్ మేనేజర్ కే వెంకట రెడ్డి, మంచిర్యాల ఆర్ అండ్ బి డివైఈఈ సిహెచ్ రమేష్, బెల్లంపల్లి ఆర్ అండ్ బి ఏఈ డి హరీష్, టిఎస్ఎన్పిడిసిఎల్ ఏఈ ఎస్ స్వర్ణలత, గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 01-08-2024
5

## ఆదర్శ పాఠశాలకు టీవీని విరాళంగా అందించిన గ్రీన్కో ఫౌండేషన్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని ప్రభుత్వ ఆదర్శ (మోడల్)పాఠశాలకు విద్యార్థుల సౌకర్యార్థం గ్రీన్కో ఫౌండేషన్ సంస్థ బుధవారం సామ్ సంగ్ టీవీని విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఏజీఎం భాష, క్లస్టర్ ఇంచార్జ్ శ్రావణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి సంతోష్ రెడ్డి, స్టోర్ ఇంచార్జ్ సాయిబాబు, పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు అరుణ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన రైతులందరికీ రుణమాఫీ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక మెదక్ మండలం ర్యాలమడుగు గ్రామంలో బుదవారం వారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులందరికీ ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రుణమాఫీ పథకం అమలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా కలిగించారు. సాంకేతిక ,ఇతర కారణాల వల్ల రుణమాఫీ జరగానీ వారు స్థానిక అధికారులను కలసి ఫిర్యాదు చేయాలన్నారు.కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో సంప్రదించి సమస్యను పరిష్కరించు కోవాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక రుణమాఫీ పథకం రెండు దఫాలుగా ఇప్పటికే అమలైందని రుణమాఫీ పథకం వల్ల జిల్లా రైతులు చాలా ఆనందంగా ఉన్నారన్నారు. ర్యాలమడుగు రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ పారిశుద్ధ కార్యక్రమాలను, అంగన్వాడి కేంద్రంను తనిఖీ చేశారు.ఈ కార్య క్రమంలో వ్యవసాయ అధికారులు,గ్రామస్తులు,రైతులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ సర్వసాధారణం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

వృత్తిగా కాకుండా సేవా భావంతో పశుసంవర్ధక శాఖ అధికారిగా విజయ శేఖర్ రెడ్డి ప్రజలకు ఎనలేని సేవలు అందించారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని, ప్రతి ఒక్క ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటైర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసినన్ని రోజులు తన విధులు సక్రమంగా నిర్వహించి ప్రజల చేత ,అధికారుల మన్ననలు పొందినప్పుడే తను చేసిన ఉద్యోగానికి సార్ధకత లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మెదక్ పట్టణం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో బుదవారం జులై 31 నాడు ఉద్యోగ పదవీ విరమణ పొందుతున్న పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ అధికారిగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన గొప్ప వ్యక్తి అని అన్నారు.పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో సహకరించిన ఉద్యోగులు సంఘాలు రాజకీయ నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు , జెడ్పిసి ఓ ఎల్లయ్య, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు ,జిల్లా అధికారులు ఉద్యోగ సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారూ.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపుర

సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మోగుదాల రజిత,కు 29500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు సహకారంతో నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు ఆసరాగా వైద్య సహాయార్థం ఇవ్వటం గొప్ప విషయమని ఈ సందర్భంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్,మాజీ అధ్యక్షులు ఎండి నయన్ షరీఫ్,గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు సుర్వి ముత్యాలు,ఉప్పల రాజయ్య,అందే నరేష్ యాదయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు చిలువేరు శంకర్,ఉప్పల నాగరాజు,కొండ నవీన్ గౌడ్,గునిగంటి రాజు గౌడ్,మేగావత్ నరసింహ్మా,సరిపల్లి సత్యనారాయణ,రేవనపల్లి బిక్షం,ఏపూరి శివయ్య,రాసమల్ల వెంకటయ్య,మందుగుల దానయ్య,కడారి యశ్వంత్ యాదవ్, పాల్గొన్నారు.

# ప్రశ్నార్థకంగా సింగరేణి భవిష్యత్తు

### నామినేషన్ పద్ధతిలో బొగ్గు గనులు కేటాయించాలి

### ఎస్సీడబ్ల్యూయు రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

రాష్ట్రంలో గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వలన సింగరేణికి నూతన గనులు రాకపోవడం, పాత గనులు మూసి వేయడంతో సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. బుధవారం ఏరియాలోని కాసిపేట 2 గని పై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వార సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి భవిష్యత్తులో బాగుపడాలంటే నూతన గనులు ప్రైవేటుపరం చేయకుండా, నామినేషన్ పద్ధతిలో సింగరేణికే కేటాయించాలని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకురావాలని కోరారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరిగి ఏడు నెలలు కాలపరిమితి ముగిస్తున్న, గుర్తింపు పత్రం ఇవ్వడంలో యజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. గుర్తింపు పత్రం ఇవ్వకపోవడంతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. గుర్తింపు పత్రం ఇవ్వడం వలన ఏరియా నుండి కార్పొరేట్ స్థాయి వరకు నిర్ణయాత్మక సమావేశాలు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని, దీని వలన కార్మికుల సమస్యలను తీరుతాయని,వెంటనే యాజమాన్యం ఏఐటీయూ సీకి గుర్తింపు పత్రం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వ నుండి రావాల్సిన 27 వేల కోట్ల రూపాయల బకాయిలను వెంటనే రాష్ట్రప్రభుత్వం సింగరేణికి చెల్లించాలన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన లాభాలను ప్రకటించి, వచ్చిన లాభాలు నుండి కార్మికులకు 35 శాతం లాభాల వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఇంటర్నల్ క్లర్క్, టెక్నికల్ విభాగంలోని ఖాళీలను వెంటనే పూర్తి చేయాలని కోరారు. భూగర్భ గనులలో ఎస్డిఎల్ యాక్టింగ్ ఆపరేటర్లుగా పని చేస్తున్న కార్మికులకు పదోన్నతులు ఇప్పించే విధంగా యాజమాన్యంతో మాట్లాడడం జరిగిందని, యాక్టింగ్ ఎస్డిఎల్ ఆపరేటర్లకు పదోన్నతులు ఈ సంవత్సరం చివర్లో వచ్చే అవకాశం ఉందన్నారు. సింగరేణిలో ప్రవేశపెట్టిన యెల్లో, రెడ్ కార్డు విధానం వల్ల సూపర్వైజర్లు మానసికంగా ఆవేదన గురి అవుతున్నారని, వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, సహాయక కార్యదర్శి దాసరి తిరుపతి గౌడ్, గని పిట్ కార్యదర్శి గొల్ల శ్రీనివాస్, కాసిపేట 1 గని పిట్ కార్యదర్శి మీనుగు లక్ష్మీనారాయణ, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు సుభాష్ చంద్రబోస్, రాజ్ కుమార్, పిట్ కమిటీ సభ్యులు కొండపల్లి నరసయ్య, అసిస్టెంట్ పిట్ కార్యదర్శి బొద్దుల వెంకటేష్, షిఫ్ట్ ఇంచార్జ్ అంజయ్య, కమిటీ సభ్యులు దేవులపల్లి శ్రీనివాస్, రత్నం రాయలింగు, రాజ కొమరయ్య, అంజద్ ఖాన్, నీలయ్య, బిలావత్ తిరుపతి, సురమల్ల వినయ్ కుమార్, విజయ్, అశోక్, గణేష్, లింగమూర్తి, శివకుమార్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులు పేరే రమేష్ తల్లి పేరే ధనమ్మ మృతి

### వారి మృతదేహానికి నివాళులర్పించిఆర్థిక సహాయం అందజేసిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రనికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పేరె రమేష్ తల్లి ఈరోజు ఉదయం మృతి చెందిది. వారి కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొంఢ్రెడ్డి నరసింహ, రత్తి పెల్లి యాదయ్య, అందే యాదయ్య, యూసుఫ్ ఖాన్,రాచకొండ రమేష్ బాబు, దూసరి వెంకటేష్ గౌడ్,ఉప్పల నాగరాజు,గునిగంటి రాజు, చింతల సత్యనారాయణ,విడం సాయి కిషోర్,రేవనపల్లి గోపాల్, సికిల మెట్ల హెమెందర్,పెదగోని గిరి, కాలే వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు రాచకొండ గిరి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌సివి రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పట్నం రమేష్ ని నియమించిన టిఎస్‌సివి అధ్యక్షుడు నర్రి స్వామి కురుమ



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి భువనగిరి

తెలంగాణ సామాజిక చైతన్య వేదిక ఆధ్వర్యంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం కంటెస్టెండ్ ఎంపీ అభ్యర్థి, మునుగోడు నియోజకవర్గ కంటెస్టెండ్ ఎమ్మెల్యే అభ్యర్థి చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కుర్మ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలందరూ అనేక చట్టాల మీద, ఆర్టిఏ చట్టాన్ని ఉపయోగించి సమాచారాన్ని సేకరించి గ్రామీణ స్థాయిలో పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రభుత్వ నిధులు అందే విధంగా కృషి చేయాలన్నారు ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్యక రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు రంగారెడ్డి జిల్లాకు చెందిన పట్నం రమేష ని తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ గా నియమితులైన పట్నం రమేష్ మాట్లాడుతూ నా శక్తి వంచన లేకుండా ఈ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు నాకు ఈ బాధ్యతలు అప్పచెప్పిన తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు నర్రి స్వామి కుర్మ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక నాయకులు ముసం చంద్రశేఖర్ నరసింహ రాం ప్రతిజ్ఞ చారి కొలను ఈశ్వర్ పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి


### కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలివేరు అంజయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో అన్నదాతలు ఆనందంలో మునిగి తేలారన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య. ఈ సంద ర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రుణమాఫీని అమలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామంటే హేళన చేసిన బిఆర్ఎస్ నేతలు, ఆగస్టు 15లోగా రుణమాఫీ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. రాహుల్ గాంధీ వరంగల్ సభలో రైతుల పక్షాన రుణమాఫీ చేస్తా అన్నారు. నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తున్నామని విడతల వారిగా ఆగష్టు15లోగా రైతుల రెండు లక్షల వరకు పంట రుణం మాఫీ అవుతుందని స్పష్టం చేశారు. ఎక్కడ ఎప్పుడు లేని విధంగా దేశంలోనే తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే రోజు 7000 కోట్లు 11లక్షల 50 వేల మంది రైతులకు లక్షలోపు రుణంమాఫీ చేసి ఆ మొత్తాన్ని రైతులు బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు.

## బంగారిగడ్డ లోని యుగతులసి గోశాల మూసివేత



టైమ్స్ ఆఫ్ వార్త - చండూర్

చండూర్ మండలం బంగారిగడ్డ లో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న యుగ తులసి గోశాలని నిర్వహణపరమైన కారణాల వల్ల మూసివేస్తున్నట్లు యుగ తులసి చైర్మన్ కే.శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, ఇక్కడి గోశాలలో ఉన్న గోవులను హైదరాబాద్ బాటసింగారం లోని యుగ తులసి గోమాహక్షేత్రానికి తరలిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం చేసే రైతులకు ఆసక్తి కలిగిన వారికీ అ గోశాల నుండి గోవులను పంపిణి చేయనున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ పబ్బు సుధాకర్ సార్‌కు ఘనంగా పదవి విరమణ మహోత్సవ సన్మాన కార్యక్రమం

### ఘనంగా ఉపాధ్యాయిని సన్మానిస్తున్న విద్యార్థిని విద్యార్థులు.

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామము నందు స్కూల్ అసిస్టెంట్ గా సోషల్ స్టడీ బోధించే ఉపాధ్యాయులు జెడ్పిహెచ్ఎస్. ఆరూరు పాఠశాలలో విశిష్ట సేవలు అందించిన శ్రీ పబ్బు సుధాకర్ గౌడ్. రాజ్యలక్ష్మి గారి పదవి విరమణ సన్మాన మహోత్సవం అంగరంగ వైభవంగా తోటి ఉపాధ్యాయులచే విద్యార్థులు విద్యార్థులచ్చే మండల నాయకులు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరై ఆయనకు శాలువాతో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపినారు.ఆయన గత 35 సంవత్సరాల ఉపాధ్యాయ వృత్తినే దైవంగా భావించి విధి నిర్వహణలో ఆలు పెరుగకుండా అంకితభావంతో క్రమశిక్షణతో పనిచేసి




అందరి మన్ననాలను పొందినారు అని ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన పెద్దలు మాట్లాడినారు.ఈ కార్యక్రమంలో ఆరుగురు పాఠశాల హెడ్ మాస్టారు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు స్కూలు సిబ్బంది పి ఆర్ టి యు మెంబర్స్ ఉపాధ్యాయ సిబ్బంది మండల జిల్లా బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించినారు.

TIMES OF VARTHA (1-08-24)M_times of varha main (13-2).qxd 8/1/2024 6:00 AM Page 6



# తీరు మారని గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్ బెల్టు దందా పట్టించుకోని అబ్కారి శాఖ!








**ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఆదేశాన్ని ఇచ్చిన**
**విని విననట్లు పెడచెవినా వేడుతున్న**
**వైన్స్ యాజమాన్యం..**
**తెగి పోతున్న పుస్తెలు రోడ్డున పడుతున్న**
**పేద కుటుంబాలు**

టైమ్ ఆఫ్ వార్త - గట్టుప్పల్

నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలంలో ఉన్న శ్రీ లక్ష్మి వైన్స్ విచ్చలవిడిగా బెల్టు షాపులకు సరఫరా చేస్తుందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గెలిస్తే బెల్టు షాపులు లేని నియోజకవర్గాన్ని తయారుచేస్తా మహిళల సంసారాలు, మహిళల జీవితాలలో వెలుగులు నింపుతా అని శబాదాం చేశాడు,అందులో భాగంగానే అన్ని బెల్టు షాపులు మూసివేశారు. కానీ కొన్ని బెల్టు షాపులకు సరఫరా చేసే వైన్స్ లు మాత్రం తీరు మారడం లేదు అందులో ఒకటి గట్టుప్పల్ శ్రీ లక్ష్మి వైన్స్, విచ్చలవిడిగా సరఫరా చేస్తున్నారాని, మహిళల సంసారాలు, ఎమ్మెల్యే ఆదేశాలు మాకెందుకు, మా జేబులు నిండడమే చాలు అనే సిద్ధాంతం తో ముందుకు వెళ్తున్నారు, గట్టుప్పల్ లో రాత్రి పగలు అనే తేడా లేకుండా పర్మిట్ లేని సెట్టింగ్ షాపుల పేరుతో, దుకాణాల మాటున 24 గంటలు బెల్టు షాపులు నడుస్తున్నాయని , అబ్కారి శాఖ చూసి చూడనట్లు వ్యవహారిస్తున్నారాని అంటున్నారు. శ్రీ లక్ష్మి వైన్స్ పై పలు పోలీస్ స్టేషన్లలో పలు సార్లు కేసులు అయినప్పటికీ ఆగని బెల్టు షాపులకి సరఫరా దందా, చాలా పత్రికల్లో చాలా సార్లు శ్రీ లక్ష్మి వైన్స్ గురించి వొచ్చిన కూడా పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని వైన్స్ యాజమాన్యం తిరుని చూస్తుంటే వైన్స్ వెనకాల అబ్కారి శాఖ ఉందా లేక బడా లీడర్లు ఉండి నడిపిస్తున్నారా అని సందేహం నెలకొంది . ఎందుకు ఇలా చేస్తున్నారని మహిళలు పల్లెల్లో ప్రజలు మోరపెట్టుకుంటున్నారు. ఒక వైపు గంజాయి భూతం వల్ల యువకులు ఆగమైతుంటే మరో వైపు బెల్టు షాపుల వల్ల కుటుంబంలోని అన్ని జీవితాలు ఆగమైతున్నాయన్నారు. ఇప్పటికైనా గట్టుప్పల్ శ్రీలక్ష్మి వైన్స్ పైనా ప్రత్యేక ద్రుష్టి పెట్టి అధికారులు చర్యలు తీసుకొని బెల్టు షాపులకు సరఫరా కాకుండా చూడాలని, తీరు మారకపోతే వైన్స్ లైసెన్స్ రద్దు చేయాలనీ అన్నారు, రోడ్డుకి 100 మీటర్లు కూడా లోపలికి లేకుండా పార్కింగ్ స్థలం లేక వైన్స్కి వొచ్చిన వాళ్లు వాహనాలు రోడ్డు మీదికి పెడుతున్నారని, వైన్స్ రోడ్డుకి పెట్టి వాహనదారులకి ప్రజలకి ఇబ్బందిగా మారిందని ఊర్లల్లోకి వెళ్లే వాహనదారులు మోరపెట్టుకుంటున్నారు.

## మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా పోటీ

**బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్ బలపరిచిన**
**మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దీప ప్రవీణ్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సంస్థాన్ నారాయణపురం త్వరలో జరగబోయే మునుగోడు నియోజకవర్గం యువజన అధ్యక్షుని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన బచ్చనగోని కిరణ్ కుమార్ యాదవ్, పోటీలో ఉన్నారు కిరణ్ యాదవ్ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీలో క్రియాశీలక మైనటువంటి బాధ్యత నిర్వహిస్తున్నాడు. మునుగోడు నియోజక వర్గం స్థాయిలో తనదైన ముద్ర వేసి యువతకు అన్ని రకాల తోడ్పాటునందిస్తున్న నాయకులు కిరణ్ కుమార్ యాదవ్ గతంలో యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. మునుగోడు నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా గెలిపించాలని కోరుతున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దీప ప్రవీణ్ రెడ్డి ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు.

## మాదకద్రవ్యాల నిర్మూలన మాదకమనందరి బాధ్యత

**టీజీప ఎన్ బి ఐపిఎస్ సందీప్ శాండిల్య**



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి

మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అని టిజి ఏఎన్ బి ఐపిఎస్ సందీప్ శాండిల్య అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలోని ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపన్యాసం, పెయింటింగ్, గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్, సెకండ్, థర్డ్, సర్టిఫికెట్లు సందీప్ శాండిల్య అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సందీప్ శాండిల్య మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించారు. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని సందీప్ శాండిల్య తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు కలిగి ఉండవలసిన వారు కొంతమంది చెడుమార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని, మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, నరాలు, గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో యువతీ యువకులు మంచి అలవాట్లతో తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మాటలు విని చదువుతూ ముందుకు వెళితే చక్కని భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మాదకద్రవ్యాల విషయంలో ఎంత పెద్ద వారు ఉన్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మాదక ద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని, డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిఎస్ పి లు సుబ్బరామిరెడ్డి, ధర్మారెడ్డి సీఐలు గోపి, శ్రీనివాస్ రావు, మోకిల సీఐ వీరబాబు, ఎస్ఐ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పాలనలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు జరగకుండా చేనేత పరిశ్రమకు పెద్దపీట వేసింది

టైమ్స్ ఆఫ్ వార్త - పుట్టపాక



రైతాంగం తర్వాత చేనేత రంగం గొప్పది అన్న ఉద్దేశంతో గత ప్రభుత్వం అనేక పథకాలని తీసుకువచ్చింది.కానీ ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి పట్టింపు లేకుండా ద్వంద వైఖరి కొనసాగిస్తుంది . ఇట్టి విషయాన్ని పార్టీలకు అతీతంగా ఒకటై రేపు జరిగే చేనేత కార్మికుల ధర్నాలు ప్రతి ఒక చేనేత కార్మికులు పాల్గొని మన సమస్యలు ప్రభుత్వ దృష్టికి పోయేలా చర్యలు చేపట్టాలని ఆగిపోయిన పథకాలను కొనసాగించాలని చేనేత కార్మికుల ఆత్మహత్యలు జరగకుండా ప్రభుత్వము చేపట్టాలని నిరసన రూపంలో తెలియజేయాలి కాబట్టి రేపు జరగబోయే ధర్నాలో చేనేత పరిశ్రమపై ఆధారపడ్డ కార్మికులందరూ ధర్నాలో పాల్గొనాలని పుట్టపాక చేనేత కార్మిక సంఘం తెలియజేస్తుంది.

## ఘనంగా వలిగొండ మాజీ ఎంపీపీ కీర్తిశేషులు తుమ్మల నరసయ్య ప్రధమ వర్ధంతి



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో .మాజీ ఎంపీపీ వలిగొండ మాజీ సర్పంచు అరూర్ కీ.శే తుమ్మల నర్సయ్య గారి ప్రథమ వర్ధంతి సందర్భంగా తుమ్మల నరసయ్య సేవా సమితి అరూర్ సభ్యులు వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆత్మ శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటూ తుమ్మల నరసయ్య సేవాసమితి అరుర్ కమిటీ సభ్యులు కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో . తుమ్మలసేవా సమితి కమిటీ సభ్యులు బండారు నరసింహారెడ్డి కసిర బోయిన లింగయ్య ఆవుల స్వామి సంతోష్ కసిర బోయిన నరసింహ చిలకమర్రి కనకాచారి ఆవుల అంజయ్య నల్ల శ్రీను వెలిమినేటి సంతోష్ బత్తిని వెంకటేశం పిట్టల సుధాకర్ కుమార మధు మత్స్యగిరి ఎలిమినేటి వెంకటేశం వి మహేష్ మరియు .రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్క గ్రామం నుంచి వచ్చిన ప్రజలు కార్యకర్తలు మరియు వివిధ మండల పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పెద్దలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఆయన విచిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడి మాట్లాడినారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి రాజకీయ నాయకులు రచయిత తుమ్మల నరసయ్య అభిమాని ఆయన తుమ్మల నరసయ్య చేసిన సేవ కార్యక్రమాల గురించి ఒక పద్యం లాగా కొన్ని వాక్యాలు చదివి వినిపించినారు.

## విద్యార్థులకు తన సొంత నిధులతో కిట్లు పంపిణి చేసిన ఎమ్మెల్యే కృష్ణా రావు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తన సొంత నిధులతో గత సంవత్సరం పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ కిట్లను అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఈ సంవత్సరం కూడా అదే విధంగా బ్యాగు కిట్లను అందిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం బాలనగర్ లోని రాజీవ్ గాంధీ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 170 మంది విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందించారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఖాజా , అబ్దుల్ అజీజ్, ఎం.కె. నరేష్, స్కూల్ హెడ్ మాస్టర్ తదితరులు పాల్గున్నారు...

## ముఖ్యమంత్రితో ప్రమోషన్లు పొందిన టీచర్లనూ సమావేశానికి ఏర్పాటు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో బుదవారం విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆగస్టు రెండవ తేదీన మధ్యాహ్నం హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడనున్నారని , జిల్లాలో ప్రమోషన్లు పొందిన అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేసే సమావేశానికి హాజరవడం కోసం ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.జిల్లాలో పాఠశాల విద్య శాఖలో 640 మంది,సోషల్ వెల్ఫేర్ లో 13 మంది,ట్రైబల్ వెల్ఫేర్ లో 43 మంది,మైనార్టీ వెల్ఫేర్ లో 03 , బీసీ వెల్ఫేర్ లో 33 మంది మొత్తం 732 మందికి టీచర్లకు ప్రమోషన్స్ వచ్చాయన్నారు. జిల్లాలో ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులకు సమాచారం అందించాలని, వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని, హైదరాబాద్ కు తరలి వెళ్లే ఉపాధ్యాయులకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని, ఉపాధ్యాయులకు ఏర్పాటుచేసిన పాయింట్ల వద్ద ఉదయం 8: 30 వరకు ఉండాలని,9 గంటల నుంచి బస్సులు బయలుదేరాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు,జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఆర్టీసీ అధికారులు,గురుకుల సొసైటీల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ తల్లి పాల వారోత్సవం

**ఆగస్టు 1 నుండి 7, 2024**

**మెదక్ జిల్లా డీ.డబ్ల్యు.ఓ. బ్రహ్మాజీ**

టైమ్స్ అఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ఈ సంవత్సరం ప్రపంచ తల్లి పాల వారోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.ఈ సంవత్సరపు థీమ్: లి"అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం"లి (రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ప్రసూతి ఆస్పత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దాం).ఈ సందర్భంగా మాతృ పాల యొక్క ప్రాముఖ్యతను, లాభాలను, మరియు ప్రతి స్త్రీకి ప్రసవం సమయంలో మద్దతు అవసరమనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయడం. ప్రపంచ తల్లి పాల వారోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు నిర్వ హించ బడుతుంది.ఈ సంవత్సరం థీమ్ అంతరాలను తొలగించి తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదాం"లి అని నిర్ణయించ బడింది. తల్లిపాల వారోత్సవాల లక్ష్యాలూ రోగ్య సదుపాయాలతో తల్లిపాలను ఇవ్వడంలో మద్దతు గురించి ఉన్న అంతరాలను ఆటంకాలను తెలియజేయడంఈ అంతరాలను/ ఆటంకాలను నివారించడానికి సాధనాలు, వనరులను పంచు కోవడం తల్లులు మరియు శిశువులలో తల్లిపాలు ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను ప్రభుత్వం మరియు ఆరోగ్య నిపుణులతో చర్చించడం చర్చించిన ఆలోచనలను నమోదు చేయడం మరియు వాటిని హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్లు, హెల్త్ కేర్ ప్రొవైడర్లు, విధాన రూపకర్తలతో పంచుకోవడం. కార్యక్రమాలు జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో వివిధ కార్యక్రమాలను చేయడం. ఐసిడిఎస్ సెక్టార్ సమావేశాలు నిర్వహించడం ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే మహిళలందరికీ తల్లిపాలను ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేయడం, ఇబ్బందులను, అంతరాలను నివారించడం.- ఆశ, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్ల ఉమ్మడి గృహ సందర్శన నిర్వహించడం.- గ్రామస్థాయిలో వఃసండ్ కార్యక్రమాలను నిర్వహించడం పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ చేయడం. హాస్పిటల్ సందర్శనలు చేయడంమూడవ త్రైమాసికంలో ఉన్న గర్భిణులకు, పాలిచ్చే తల్లులకు అవగాహన కల్పించడం గ్రామస్థాయిలో అన్నప్రాసన పై సి బి ఈ లను నిర్వహించడం గృహ సందర్శనలు చేయడం.స్వయం సహాయక బృందాలతో సమావేశాలు నిర్వహించడం.ఇట్టి కార్యక్రమాలలో పుట్టిన వెంటనే పాపకు ముర్రుపాలను అందించడం, వాటి ప్రాముఖ్యతను తెలియజేయడం, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించేలా చూడడం,రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది

## హెచ్.ఏ.ల్ ఐ.యన్.టి.యు.సి మాజి అధ్యక్షులు రామారావుకి ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలియజేసిన కర్క నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హెచ్.ఏ.ల్ ఐ.యన్.టి.యు.సి యూనియన్ మాజి అధ్యక్షులు రామారావు కి ఉద్యోగవిరమణ శుభాకాంక్షలు తెలియజేసిన కర్క నాగరాజు హెచ్.ఏ.ల్ పరిశ్రమలో ఉద్యోగ విరమణ చేసిన హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ( ఐ.యన్.టి.యు.సి) మాజి అధ్యక్షులు రామారావుని శాలువాతో సత్కరించి పూల మాలతో పదవివిరమణ శుభాకాంక్షలు తెలియజేసిన ఐ.యన్.టి.యు.సి యూనియన్ అడ్వైసర్ జి. గోపాల్,అధ్యక్షులు ఎండీ. సిబ్గాతుల్లాహ్, ప్రధానకార్యదర్శి కర్కనాగరాజు, శ్రీకాంత్ యాదవ్, పోలేపల్లి శ్రీకాంత్, వెంకటపతి పాల్గొన్నారు





## ఎల్లమ్మ బండ లో అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు వేడుకలు..

**పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**

**ముఖ్య అతిధులుగా వి.జగదీశ్వర్ గౌడ్, జీవిఆర్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఆషాడమాసం బోనాల పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని, ఆఖరి రోజు న అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తొట్టెల, పలహారా ల బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ఊరేగింపు వేడుకలను ప్రారంభించడం జరిగింది. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు...

## ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడమే బిఎన్‌బివై లక్ష్యం

**బిఎన్ బివై ట్రస్ట్ ద్వారా పేద కుటుంబానికి**

**ఆర్థిక సహాయం చేసిన ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా బి ఎన్ బి వై ట్రస్ట్ ముందుంటుందని ట్రస్ట్ చైర్మన్ వీరు యాదవ్ అన్నారు. ఇటీవల హైదర్ నగర్ లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందిన చందు కి కారు ప్రమాదంలో అతని రెండు కాళ్లు విరిగిపోయాయి. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉన్నా యువకుడు దాతల సహకారం కోరాడు. ఈ క్రమంలోనే విషయం తెలుసుకున్న వీరు యాదవ్ ముందుకు వచ్చి ట్రస్ట్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు చందు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..

## హీనమైన చౌకబారు, అబద్దాల ప్రచారం వెంటనే మానుకోవాలి

**సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన పార్టీగా క్రాంతి, మదు పేర్లతో అక్రమ దందాలు, వసూళ్ళకు పాల్పడే కుట్రలో బాగమే చాట్ల గోపి చేస్తున్న తప్పుడు ప్రకటనలు.**

**పద్దతులు మార్చుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరిక.**

**సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి షేక్ షావలి.**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



గత 2023, డిసెంబర్-31 న సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన, సిపిఐ(ఎం.ఎల్) క్రాంతి, సిపిఐ(ఎం.ఎల్) రాంచంద్రన్ కు చెందిన సంస్థలు ఒకే సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీగా నిర్మాణం అయ్యాయని, గత రెండు రోజులుగా పై మూడు విప్లవ సంస్థల ఐక్యత పై మదు, క్రాంతి పేర్లతో నిజమాబాద్ బోదన్ కు చెందిన చాట్లగోపి చేస్తున్న అన్నిరకాల హీనమైన చౌకబారు, అబద్దాల కట్టుకథ ప్రచారాలను వెంటనే మానుకోవాలని, సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి షేక్ షావలి బుధవారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. లేనియెడల విప్లవ ప్రజానీకం తీసుకునే చర్యలకు తగిన గుణపాఠం చవిచూడక తప్పదని హెచ్చరించారు. గతంలో చాట్లగోపి ఆలియాస్ మదుగా ప్రతిఘటన పార్టిలో కొనసాగారని, కానీ పార్టీ వ్యతిరేక,చర్యలకు పాల్పడడమే గాకుండా వ్యక్తిగత ప్రయోజనాలకు పార్టీని అడ్డుపెట్టుకొని దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతన్న క్రమంలో పార్టీ నాయకత్వం తీవ్రంగా మందలించడం జరిగిందన్నారు. అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రానందున నెల రోజుల కిందట అన్నిరకాల బాద్యతల నుండి తొలగిస్తూ పార్టీ నుండి బహిష్కరణకు గురి కాబడ్డారని వెల్లడించారు. పై మూడు సంస్థలు ఒకే నిర్మాణం కింద గత ఏడు నెలలుగా సిపిఐ(ఎం.ఎల్) చంద్ర పుల్లారెడ్డి పార్టీ, ప్రజాసంఘాలు అభివృద్ధి చెందు తున్నాయని, ఇలాంటి సందర్భంలో తనకు పార్టీలో తగిన గుర్తింపు లేదని అసంతృప్తితో రగిలి పోయారని అన్నారు. రెండు నెలల కిందట మద్యం మత్తులో నిజమాబాద్, మిర్చికాంపౌండ్ కు చెందిన ఒక వృద్ధ మహిళా తలపై ధమ్మి పిస్తోలుతో బెదిరింపులకు పాల్పడి, జైలు పాలు పాయ్యాడని, సంవత్సరం కిందట తన కుమారుడిని చంపిన వారిలో ఒకరిపై కత్తితో హత్యాయత్నానికి పాల్పడ్డారని అన్నారు. ఇందులో తన వ్యక్తిగత పగ, ప్రతికారాల కోసం పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా పనిచేయడానికి వచ్చిన మన్నె ప్రకాష్ అనే మరో కామ్రేడ్ ను బలిచేయడమే గాకుండా, అతనిని అన్నిరకాల వ్యసనాలకు బానిసగా మార్చి, అతని జీవితాన్ని సర్వనాశనం జేశాడని అన్నారు. కుమారుడి హత్య విషయంలో అతని చర్యను పార్టీ సానుభూతితో అర్థం చేసుకొని, ఆరునెలల పాటు సస్పెండ్ తో మందలించడం జరిగిందన్నారు. మూడు విప్లవ సంస్థల ఐక్యతా క్రమంలో ఆత్మవిమర్శ పేరుతో అతని నుండి ఒక లేఖను పార్టీకి అందివ్వడం వలన సస్పెండ్ ను ఎత్తివేయడం జరింగిందని వెల్లడించారు. పదవి వ్యామోహ పరుడైన చాట్లగోపి, తనకు పార్టీలో తగిన ప్రాధాన్యత లేదనే అసంతృప్తితో రగిలిపోయేవాడని అన్నారు. బహిష్కరణ తర్వాత తన అక్రమ దందాలు, వసూళ్లు ఆగిపోయాయనే విషయాన్ని గుర్తించి, సిపిఐ(ఎం.ఎల్) ప్రతిఘటన పార్టీ రాష్ట్ర, ఉత్తర, ధక్షిణ తెలంగాణ కార్యదర్శులుగా క్రాంతి, మధు పేర్లతో తన ఉనికిని చాటుకోవడానికి చాట్లగోపి తిరిగి ప్రతిఘటన పార్టీ పేరుతో చేస్తున్న తప్పుడు ప్రకటనలు అన్నారు. ఆయనకు ప్రతిఘటన పార్టికి ఎలాంటి సంబంధం లేదని వెల్లడించారు. కేవలం పచ్చి అవకాశవాద దివాళకోరు విధానాలతో పార్టీపై, పార్టీ నాయకత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న ఇలాంటి వ్యక్తిపట్ల పార్టీ శ్రేణులు, విప్లవ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని షేక్ షావలి కోరారు. కేవలం ప్రతిఘటన పార్టీ పేరు చెప్పుకొని రకరకాల పేర్లతో అక్రమ దందాలకు, అరాచకాలకు, వసూళ్లకు పాల్పపడెందుకు చేస్తున్న తప్పుడు ప్రకటనలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, సానుభూతి పరులు విశ్వసించ వలసిన అవసరం లేదని అన్నారు. ప్రజా, విప్లవోద్యమాలకు నష్టదాయకమైన హానికర, అసాంఘిక చర్యలతో ముందుకు వస్తున్న క్రాంతి, మధు అనేవారు ఎవరు లేరని, అవేపేర్లతో ఇతర ఎం.ఎల్. గ్రూపులల్లో, ప్రజలలో, పార్టీ శ్రేణుల్లో గందరగోళం సృష్టించడానికి చాట్లగోపి ఆలియస్ మధు అనే ఒక దొంగ దిగజారి పొయి చేసిన ప్రకటనలు మాత్రమేనని పేర్కొన్నారు. ఇప్పటికైన పద్దతిగా మసులుకుంటే మంచిదని, పీడిత వర్గాల ప్రయోజనాలకు నష్టపరిచే చర్యలకు పాల్పపడితే భవిష్యత్తులో జరిగే పరిమాణాలకు చాట్లగోపినే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి షేక్ షావలి హెచ్చరించారు.

## కేపీహెచ్‌బి కాలనీలోని ఫిష్ మార్కెట్

**సందర్శించిన ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్**

**కార్యక్రమంలో పాల్గొన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం,**

**బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, శేరి సతీష్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్ కూకట్ పల్లి కేపీహెచ్ బి కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్ నుసందర్శించారు. కార్పొరేషన్ చైర్మన్ ఫిష్ మార్కెట్‌లో తిరుగుతూ, అక్కడి వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ బయట వారు కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసింది దీన్ని ఎట్టి పరిస్థితుల్లో జరగనివ్వవం, ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారికి శిక్షపడేలా చేస్తామని అక్కడ ఉన్న వారితో మాట్లాడినారు వారం రోజుల్లో న్యాయబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని మీడియా ముఖంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంజీవరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ కృష్ణ రాజ్ పుత్ మేకల మేకల్, దిండి అరవింద్ రెడ్డి, రేష్మ, సంధ్యారాణి ,రజిత, గంధం రాజు, శివ చౌదరి, మల్లీ, రాజు ముదిరాజు, లుంగీ రాజు, కిట్టు, వనజ, యమునా ,మనీ ,ఫణింద్ర కుమార్, సుందరి, తదితరులు పాల్గొన్నారు..

## హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట సుజాత బంధువుల ఆందోళన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



బంజారా కాలనీ లో నివసిస్తున్న సుజాత మహిళా ఆత్మహత్యకు ఆమె భర్త కుటుంబ సభ్యులే కారణమని,పెళ్లి సమయంలో లక్షల రూపాయల కట్నం ఇచ్చామని,ఇప్పుడు మరింత కట్నం తీసుకు రావాలని గత కొంత కాలంగా వేధింపులకు పాల్పడిన వారిపై హత్య కేసు నమోదు చేయాలంటూ సుజాత బంధువులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. నల్ల నల్గొండ జిల్లా చింతపల్లి మండలం డెన్య తండాకు చెందిన రామావత్ శివతో యాచారం మండలం కుర్మిద్ధ కు చెందిన సుజాత తో వివాహం జరిగింది.కాగా మంగళవారం సుజాత ఊరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.విషయాన్ని హయత్ నగర్ పోలీస్ లు సుజాత బంధువులకు సమాచారం అందించారు. తాము రాక ముందే మృత దేహాన్ని తరలించడంపై సుజాత బంధువులు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు.ఈ విషయం పై హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ సుజాత తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని,పెళ్లి సమయంలో తాము ఇచ్చిన కట్న కానుకలు తిరిగి ఇచ్చేలా సుజాత భర్త బంధువులతో మాట్లాడుతామని వారు కోరడంతో ఆవేశంలో వుండి దాడికి పాల్పడే అవకాశం ఉండడంతో వారిని పోలీస్ స్టేషన్ లోకి అనుమతించలేదని, దీంతో బాధితులు పోలీస్ స్టేషన్లోకి వచ్చేందుకు ప్రయత్నించి పోలీస్ స్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారని తెలిపారు. సుజాత బంధువులు పోలీసులపై దాడికి పాల్పడ్డారు అనేదాంట్లో వాస్తవం లేదని సుజాత బంధువులను అదుపు చేసే క్రమంలో ఇలాంటి ఘటనలు సహజమని ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ తెలిపారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపిస్తున్న జిహెచ్‌ఎంసి

**ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఆదేశాలతో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ నిర్మాణదారులపై జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు.హయత్ నగర్ సర్కిల్ 3 టౌన్ ప్లానింగ్ ఏసీపి పావని ఆధ్వర్యంలో మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని అనిత నగర్ బాలాజీ నగర్ రోడ్డు లోని అక్రమ నిర్మాణం తో పాటు, ఆటోనగర్ మాన్సురాబాద్ రోడ్డులో నిర్మిస్తున్న పెంట్ హౌస్,స్లాబ్స్,ఇటుక గోడలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేయడం జరిగింది.ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ ఏసిపి పావని మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమ నిర్మాణాలు చేపడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని అక్రమ నిర్మాణాల పై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. కూల్చివేతల కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ మన్సూర్,టౌన్ ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగారం నూతన ఎస్ఐగా ఐలయ్య

టైమ్స్ అఫ్ వార్త - నాగారం



నాగారం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఐలయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో నల్గొండ సిసిఎస్ ఎస్ఐగా పనిచేసి బదిలీపై నాగారం పోలీస్ స్టేషన్ కి వచ్చారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన వెంకట్ రెడ్డి బదిలీపై నల్గొండ వి ఆర్ కి బదిలీపై వెళ్లినట్లు తెలిపారు.

## రెండు ఆలయాల్లో చోరీ.. హుండీ డబ్బులు ఎత్తుకెళ్లిన చోరులు..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి









ఒకే రోజు రెండు ఆలయాల్లో చోరీ చేసి హుండీ డబ్బులు ఎత్తుకెళ్లిన ఘటన ఎడపల్లి మండలంలోని బాపూనగర్, ఏఆర్పీ క్యాంపు, గ్రామాల్లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి... బాపూనగర్ గ్రామంలో బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై గల సాయిబాబా ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి హుండీలోని డబ్బులు, 20వేల రూపాయలు, 10తులాల వెండిని ఎత్తుకెళ్ళినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.అలాగే మండలంలోని ఏఆర్పీ క్యాంపు గ్రామంలోని రామాలయంలో సైతం గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడి సుమారు నగదును ఎత్తుకెళ్లినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అంతేకాకుండా అదేగ్రామంలోని కల్లుబట్టీలో దొంగలు తమ చేతివాటాన్ని ప్రదర్శించి రెండు కల్లు సీసాలను ఎత్తుకెళ్లినట్లు కల్లుబట్టి నిర్వాహకుడు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆయా ఆలయాల్లో క్లూస్ టీమ్ చేత ఆధారాలు సేకరించారు.

## ఘనంగా వలిగొండ మాజీ ఎంపీపీ కీర్తిశేషులు తుమ్మల నరసయ్య ప్రధమ వర్ధంతి

టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో మాజీ ఎంపీపీ వలిగొండ మాజీ సర్పంచు అరూర్ కీ.శే తుమ్మల నర్సయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా తుమ్మల నరసయ్య సేవా సమితి అరూర్ సభ్యులు వారి యొక్క చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన యొక్క ఆత్మ శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటూ తుమ్మల నరసయ్య సేవాసమితి అరూర్ కమిటీ సభ్యులు కోరుకున్నారు .ఈ కార్యక్రమంలో తుమ్మలసేవా సమితి కమిటీ సభ్యులు బందారు నరసింహారెడ్డి, కసిర బోయిన లింగయ్య, ఆవుల స్వామి, సంతోష్ కసిర బోయిన నరసింహ, చిలకమర్రి కనకాచారి ఆవుల అంజయ్య, నల్ల శ్రీను, వెలిమినేటి సంతోష్ బత్తిని వెంకటేశం, పిట్టల సుధాకర్ కుమార మధు మత్స్యగిరి ఎలిమినేటి వెంకటేశం, వి.మహేష్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు ప్రతి ఒక్క గ్రామం నుంచి వచ్చిన ప్రజలు కార్యకర్తలు, వివిధ మండల పార్టీ నాయకులు జిల్లా పార్టీ నాయకులు రాష్ట్ర పార్టీ నాయకులు అఖిలపక్ష నాయకులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ పెద్దలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలను కొనియాడి మాట్లాడినారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు బందారు నరసింహారెడ్డి రాజకీయ నాయకులు రచయిత తుమ్మల నరసయ్య అభిమాని ఆయన తుమ్మల నరసయ్య చేసిన సేవ కార్యక్రమాల గురించి ఒక పద్యం లాగా కొన్ని వాక్యాలు చదివి వినిపించినారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-08-2024
8

## బస్సు డిపోలు ఏర్పాటు చేయాలని అఖిలపక్ష నాయకుల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - తిరుమలగిరి



తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం తక్షణమే చేపట్టాలనీ కోరుతూ తిరుమలగిరి లో అఖిలపక్ష కమిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తీర్మానం చేశారు. బుధవారం గొర్రెలు మేకల పెంపకం దార్ల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో అన్ని పార్టీల నాయకులు ,ప్రజాసంఘాల నాయకులు, వ్యాపారస్తులు పాల్గొని ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది. అనంతరం కడెం లింగయ్య తో పాటు హాజరైన వక్తలు మాట్లాడుతూ,తిరుమలగిరి వ్యాపార కేంద్రంగా దినదినం అభివృద్ధి చెందుతూ వివిధ మండలాలు జిల్లాల నుండి రోజుకు కొన్ని వేల మంది తిరుమలగిరి సెంటర్కు ప్రయాణం చేస్తారని బస్ డిపో నిర్మాణం లేక బస్సులో వస్తున్నటువంటి ప్రయాణికులకు సరైన సౌకర్యాలు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారు. తిరుమలగిరి సెంటర్లో బస్ డిపో నిర్మాణం జరిగినట్లయితే కొన్ని వేల మంది ప్రయాణికులకు వసతులు తోపాటు ఆర్టీసీ వాళ్లకు ఆదాయం కూడా పెరుగుతున్నది. ముఖ్యంగా ఆర్టీసీ వాళ్లకు ఆదాయం పెరగాలంటే తిరుమలగిరి సెంటర్లో బస్ డిపో నిర్మాణం చేయాలి. తిరుమలగిరి సెంటర్ సూర్యాపేట 45 కిలోమీటర్లు, జనగామ 45 కిలోమీటర్లు, తొర్రూరు 30 కిలోమీటర్లు, మోతుకూరు 30 కిలోమీటర్లు, ఈ ప్రాంతాలన్నీ ఈ ప్రాంత ప్రయాణికులకు ప్రయాణం జరాగాలంటే ప్రయాణికులకు కేంద్రా నిలయం అందుకని తిరుమలగిరి సెంటర్లో బస్ డిపో నిర్మాణం జరగాలి ఆర్టీసీకి ఆదాయం పెరగాలి తిరుమలగిరి మండల పరిసర ప్రాంత ప్రజలు స్థానిక ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులు ఆర్టీసీ అధికారులు ఇక్కడున్న ఆర్టీసీ ఆదాయానికి వెసులుబాటుగా తిరుమలగిరి ప్రాంతం అనుకూలమైన వాతావరణంలో ఉన్నది అందుకని ఈ ప్రాంత ప్రజల కోరిక మేరకు తిరుమలగిరిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని ఇది ప్రాంత ప్రజలు కోరుకుంటు ఉన్నారు దీన్ని స్థానిక ఎమ్మెల్యే తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు దయచేసి తిరుమలగిరికి డిపో నిర్మాణం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి ఒప్పించవలసినటువంటి బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉన్నది. తిరుమలగిరి పరిసర ప్రాంత ప్రజలంతా ఆదివారం నాలుగో తారీఖు ఎనిమిదో నెల ఉదయం 9 గంటలకు తిరుమలగిరి జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు బస్టాండు నిర్మాణం పై పార్టీలకు అతీతంగా ప్రజాసంఘాలు మరియు కులాసంఘాలకు అతీతంగా ఈ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. కావున ప్రజలందరూ మమేకమై బస్టాండ్ నిర్మాణం కోసం ఆదివారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి అత్యధిక సంఖ్యలో పాల్గొని తిరుమలగిరి హైస్కూల్ నందు రాగలరని మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమంలో మూల అశోక రెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కందుకూరి సోమయ్య, వేల్పుల లింగయ్య యాదవ్, కందుకూరి ప్రవీణ్, కొండ సోమయ్య, మూల రవీందర్ రెడ్డి, దీన్ దయాలు, నలుగురి రమేష్, పోరెల్ల లక్ష్మయ్య ,అనంతుల శీను తిరుమలగిరి గ్రామ ప్రముఖులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

### క్రమశిక్షణకు మారుపేరు సదానందం సార్
### ప్రధానోపాధ్యాయుడికి ఘనంగా పదవి విరమణ వీడ్కోలు

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రాపాక సదానందం బుధవారం పదవి విరమణ చేశారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని పదవిలో ఉన్నతకాలం ఉద్యోగి చేసిన సేవలు పేరు ప్రత్యేకతలు తీసుకువస్తాయని మండల విద్యాశాఖ అధికారి రంగయ్య అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాపాక సదానందం పదవి విరమణ చేశారు. పదవి విరమణ పొందుతున్న రాపాక సదానందం సార్ కు చివరి పాఠశాల దినం కావడంతో కుటుంబ సమేతంగా పాఠశాలకు హాజరైన సదానందం సారు ను ఎన్.సి.సి. కమాండర్ మనుజేందర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులు గౌరవ వందనం చేస్తూ డప్పు వాయిద్యాలతో, పూలు వెదజల్లుతూ సాదరంగా పాఠశాలలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు రమణారావు అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి రంగయ్య, టీచర్స్ యూనియన్ సంఘాల నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు సదానందం సర్వీస్ లో ఉన్నంతకాలం విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని కొనియాడారు.ప్రధానోపాధ్యాయునిగా పాఠశాలను క్రమశిక్షణలో నడుపుతూ ఉపాధ్యాయులకు దిక్సూచిలా వ్యవహరిస్తూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం శ్రమించే వారని అన్నారు. ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా రెండు మార్లు జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతగా ఎంపికై, అధికారుల ప్రశంసలు పొందారని అన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడిగా మండల నోడల్ అధికారిగా ఆయన ప్రభుత్వ పాఠశాలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల సందేహాలను తీర్చడంతో పాటు మారుతున్న అడ్వాన్స్ టెక్నాల జీనీ అందిపుచ్చుకుంటూ, పలు సూచనలు చేస్తూ పాఠశాల అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. వీడ్కోలు సమావేశంలో జిల్లాలోని పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు హాజరై పదవి విరమణ పొందుతున్న సదానందం సార్ ను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, టీ.ఎస్.యు.టి.ఎఫ్. జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమారస్వామి, టిఎస్ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ సదానందం, బిక్షపతి, మండలాధ్యక్షుడు మనుజేందర్ రెడ్డి, కార్యదర్శి అశోక్, వర్ధన్నపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కుమారస్వామి, రాజేశ్వర్ రావు, మదన్మోహన్, లలిత్ కుమార్, అశోక్, కళ్యాణి, సునీత, పిఆర్ టియుటిఎస్ మాజీ మండల అధ్యక్షుడు తాటిపాముల రమేష్, శ్రీనివాస్, విజయ భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.



## నార్సింగిలో చిన్నారిపై హత్యాచారం.. దోషికి మరణదండన

నగరంలోని నార్సింగిలో నాలుగున్నరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో దోషికి హైకోర్టు మరణ దండన విధించింది. 2018లో నార్సింగిలో చిన్నారిపై సెంట్రింగ్ కార్మికుడు దినేశ్ కుమార్ కిరాతకానికి ఒడిగట్టిన ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం రేపింది. ఈ కేసులో నిందితుడికి రంగారెడ్డి కోర్టు 2021లో ఉరిశిక్ష విధించగా, ఆ తీర్పును అతడు హైకోర్టులో సవాల్ చేశాడు. అతడి పిటిషన్‌పై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం కింది కోర్టు ఇచ్చిన తీర్పు సరైందేనని సమర్థించింది. కేసు పూర్వాపరాల్లోకి వెళితే అల్కాపురి టౌన్‌షిప్‌లోని ఆర్యమిత్ర కార్మిక శిబిరంలో ఒడిశాకు చెందిన భార్యభర్తలు పనిచేసేవారు. మధ్యప్రదేశ్‌లోని బాలాఘాట్ జిల్లాకు చెందిన దినేష్ అక్కడే సెంట్రింగ్ పనిచేసేవాడు. ఒడిశా దంపతులతో చనువుగా ఉండేవాడు. 2017 డిసెంబరు 12న ఇంటి ముందు ఒంటరిగా ఆడుకుం టున్న వారి కుమార్తె(5)కు చాక్లెట్ల ఆశ చూపి అపహరించుకుపోయాడు. కార్మిక శిబిరానికి సమీపంలోని నిర్జన ప్రదేశంలోని పూల పొదల వద్ద కు తీసుకెళ్లి అత్యాచారానికి ఒడిగట్టాడు. పాపకు మెలుకువ వస్తే జరిగిన విషయాన్ని ఎవరికైనా చెబుతుందనే భయంతో బండరాయితో మోది హత్య చేశాడు. పాప కన్పించడం లేదని తల్లిదండ్రులు, ఇరుగు పొరుగు వారు పరిసర ప్రాంతాల్లో వెదుకుతుండగా నిందితుడు అమాయకత్వం నటిస్తూ వారిని అనుసరించాడు. చివరిసారిగా చిన్నారి దినేష్ వెంట కనిపించిందనే చిన్న ఆధారంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసు కొన్నారు. అతడి దుస్తులకు అంటుకున్న గునుగు పూలను గమనించి అతడే నేరం చేశాడని నిర్ధారణకు వచ్చారు. లోతుగా విచారించగా నింది తుడు నేరాన్ని అంగీకరిస్తూ జరిగిన ఉదంతాన్ని వెళ్లగక్కాడు. అతడిపై కిడ్నాప్, అత్యాచారం, హత్యతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నేరస్థుడికి ఉరి శిక్ష విధించాలని అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన కోర్టు నిందితుడు దినేష్‌కు ఉరిశిక్ష, రూ.1,000 జరిమానా విధిస్తూ తుది తీర్పు ఇచ్చారు. దినేష్ కుమార్ హైకోర్టుకు అప్పీలు చేయగాకింది కోర్టు తీర్పును సమర్థిస్తూ దోషికి ఉరిశిక్ష విధిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది.

## నాగార్జునసాగర్, జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం



**హైదరాబాద్:** నాగార్జున సాగర్ నీటి ప్రవాహం కొనసాగుతోంది. సాగర్ సామర్థ్యం 312.5 టిఎంసిలుండగా ప్రస్తుత నీటి నిల్వ 152.57 టిఎంసిలుగా ఉంది. సాగర్ ఇన్‌ఫ్లో 2.19 లక్షల క్యూసెక్కులుండగా ఔట్ ఫ్లో 15,111 క్యూసెక్కులుగా ఉంది. జూరాల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 2.75 లక్షల క్యూసెక్కులుగా ఉంది. జూరాల ప్రాజెక్టు 39 గేట్లు ఎత్తి 2.8 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. జూరాల ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 318.51 మీటర్లుకాగా ప్రస్తుతం 317.69 మీటర్లకు చేరుకుంది. జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ 9.65 టిఎంసిలుకాగా ప్రస్తుతం నీటి నిల్వం 8.01 టిఎంసిలుగా ఉంది.

## బైక్ ను ఢీకొట్టిన ఆర్టీసి బస్సు.. ఇద్దరికి గాయాలు

లింగంపేట్ మండలంలోని గాంధీనగర్ గ్రామం వద్ద బుధవారం ఉదయం ఆర్టీసి బస్సు ఆటోను ఓవర్ టేక్ చేయబోయి ముందు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు . లింగంపేట్ మండలం పొల్కంపేట్ గ్రామానికి చెందిన చాకలి భూమయ్య చాకలి నరెందర్ కామారెడ్డి నుండి పొల్కంపేట్ గ్రామంలో జరిగే శుభకార్యానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గాంధీనగర్ మూల మలుపు వద్ద కామారెడ్డి వైపు వెళుతున్న ఆర్టీసి అద్దె ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ చాకిలి భూమయ్య, చాకిలి నరెందర్‌కు గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్ఠం..

### పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించాలి
### ఐసిడిఎస్ ఉరుసు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:

బిడ్డకు తల్లిపాలే శ్రేష్టం. ఆగస్టు 1తేది నుండి 7వరకు (2024) నుంచి తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రజలలో ఉన్న అంతరాలను తొలగించి, తల్లిపాల ప్రాముఖ్యతను చాటుదామని, రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవించే తల్లులకు సహకరించి, తల్లిపాల ప్రాముఖ్యతను ప్రోత్సహిద్దామని అనే విషయాన్ని ప్రజలలో ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు మూడు సంవత్సరాల లోపు తల్లులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంలో అంగన్వాడి టీచర్ల పాత్ర చాలా కీలకమని వరంగల్ అర్బన్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి బుధవారం గ్రేటర్ వరంగల్ 32వ డివిజన్లో జరిగిన అంగన్వాడి టీచర్ల సెక్టార్ రివ్యూ మీటింగ్ లో తెలిపారు. అనంతరం సూపర్వైజర్ రమాదేవి 32 డివిజన్ పరిధిలో ఆరు నెలలలోపు ఉన్న పిల్లల గృహాల సందర్శనలు చేసి, వారి తల్లులకు, కుటుంబ సభ్యులకు, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలనీ సూచించారు. ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, ఏడవ నెల నుంచి అనుబంధ ఆహారం మొదలు పెడుతూ, కనీసం మూడు సంవత్సరాల వరకు బిడ్డకు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని ఇంటింటి అంగన్వాడి పుస్తకము ఉపయోగిస్తూ అందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కళ్యాణి, శ్రీలత, ఆయా కవిత, ఎం.పి.హెచ్.ఎస్ ఆశ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో తమ భూమి తొలగించారంటూ బాధితులు ఆందోళన

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట టెంట్ వేసి నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





తన తండ్రి వద్ద నుంచి వారసత్వంగా వచ్చిన 3.10 కుంటల వ్యవసాయ భూమిని పండించు కొని తాము జీవనం కొనసాగిస్తున్నామని కానీ నేడు నారాయణపురం రెవెన్యూ పరిధిలోని మాపేరు మీద ఉన్న 2.05ఎకరాల భూమిని అధికారులూ డిలీట్ చేశారని రావినూతల గ్రామానికి చెందిన అన్నదమ్ములు వాపోతున్నారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం రైతులకి పంట రుణాలు మాఫీ చేయడంతో కొత్త రుణాలు తీసుకునేందుకు బ్యాంక్ వద్దకు వెళ్లిన రావినూతల గ్రామానికి చెందిన యర్రగాని కొండలు తండ్రి వెంకటేశ్వర్లు, యర్రగాని కృష్ణయ్య తండ్రి వెంకటేశ్వర్లు, యర్రగాని వెంకటేశ్వర్లు తండ్రి బండయ్యలు వెళ్లగా బ్యాంక్ అధికారులు 1బి అడగడంతో అది తీసుకునేందుకు మీ సేవా వద్దకు వెళ్లగా అందులో మాకు ఉన్న 2.05ఎకరాల భూమినీ తొలగించినట్లు తెలుసుకున్నామన్నారు. బుధవారం తమ కు జరిగిన అన్యాయాన్ని తహసిల్దార్‌నీ కలిసేందుకు వస్తే వారు అందుబాటులో లేరనీ తమకు న్యాయం జరిగే వరకూ ఇక్కడే కార్యాలయం ముందు టెంట్ వేసుకొని కూర్చుంటామని కూర్చున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీస్ అధికారులు తహశీల్దారు కార్యలయం చేరుకుని అనుమతి లేకుండా కార్యాలయంలో టెంటు వేయకూడదని వేసిన టెంట్‌ను తొలగించారు. అక్కడ నుంచి తొలగించిన టేంటును బయట వేసుకోవాలని సూచించారు. జూనియర్ అసిస్టెంట్ కలుగచేసుకొని తహశీల్దారు కి విషయం తెలియజేయడంతో దానిపై పూర్తి విచారణ జరిపి తగు న్యాయం చేస్తామన్నారు.

## తెలంగాణ ప్రజల హక్కుల (బడ్జెట్)పై రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర గళం

టైమ్స్ఆఫ్ వార్త-స్టేట్ బ్యూరో:



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన జాతీయ బడ్జెట్ పై చర్చలో పాల్గొంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజల న్యాయమైన హక్కులను కేంద్ర ప్రభుత్వం దృష్టికి బుధవారం మరోసారి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ......బడ్జెట్ పై తనకు మాట్లాడే అవకాశం ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా ఏడవ సారి బడ్జెట్ ను ప్రవేశపెట్టడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మా నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 14ఏండ్ల పాటు అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపించి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు. రాష్ట్ర ఏర్పాటు జరిగిన 10ఏండ్లలోనే, అనతికాలంలోనే, కేసీఆర్ అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసి, దేశానికే ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దారనీ అన్నారు. తెలంగాణలో నెలకొన్న శాంతి భద్రతలు, ప్రశాంతత, ప్రభుత్వ కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రోత్సాహంతో దేశ విదేశాలకు చెందిన పెట్టుబడిదారులు ఆకర్షితులై ఎన్నో పరిశ్రమలు నెలకొల్పారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి ఏమి దక్కలేదు. దీంతో స్వయంపాలన కోల్పోయి తాము అనామకులుగా మారిపోయామని తెలంగాణ ప్రజలు ఆవేదన చెందుతున్నారని తెలిపారు. చంద్రబాబు నాయుడు చొరవతో ఆంధ్రప్రదేశ్ కు నిధుల వరద, తెలంగాణకు బురద పారిందని ప్రజలు అభిప్రాయపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి 8మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే రాష్ట్రానికి నిధులు తేవడంలో విఫలమయ్యారనే భావన ప్రజలలో నెలకొందన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి నిధులు సాధించనట్టయితే వారికి ఇవే మొదటి, చివరి గెలుపుగా మిగలనుందని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆరాటం, పోరాటం రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసమే. ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం పట్ల బీఆర్ఎస్ కు, ప్రజలకు ఎటువంటి ఈర్ష్యా ద్వేషాలు లేవు. వాటితో సమానంగా నిధులు రాబట్టలేకపోయిన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్ర సాధన, ప్రజల అభ్యున్నతినే లక్ష్యంగా, ధ్యేయంగా, అభిమతంగా పుట్టిన పార్టీ నుంచి ఎంపీలు గెలిచి ఉంటే ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదన్నారు. మా ప్రజల న్యాయమైన డిమాండ్స్ పట్ల సానుకూలంగా స్పందించి, నిధులు కేటాయించాల్సిందిగా ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్ర పునర్విభజన చట్టంలో హామీలను అమలు చేయాలి

పాలమూరు-రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించి, నిధులు కేటాయించాలి. మా తెలంగాణలో ఐఐఎం, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్ఐడి) నెలకొల్పాలి. కొత్తగా ఏర్పడిన 23జిల్లాలకు నవోదయ పాఠశాలలు మంజూరు చేయాలి. ఐటీఐఆర్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపి, యువతకు మరిన్ని ఉద్యోగాలు కల్పించాలి. సూరత్ తరహాలో మెగా టెక్స్టైల్ పార్కు నెలకొల్పి చేనేత రంగాన్ని మరింత ప్రోత్సాహించాలి. నేతన్నలను ఆదుకోవాలి. సమ్మక్క-సారలమ్మ గిరిజన యూనివర్సిటీకి మరిన్ని నిధులు కేటాయించాలి. మా నాయకులు కేసీఆర్ గతంలో పలుమార్లు కోరిన విధంగా రక్షణ భూముల్ని కేటాయించి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు సహకరించాలి. దేశంలోని పేదలకు 3కోట్ల గృహాలను నిర్మించే పథకంలో మా తెలంగాణకు 25లక్షల ఇండ్లు కేటాయించాలి. మామూనూరు విమానాశ్రయాన్ని ఆధునీకరించి, పౌర విమానాలను ప్రారంభించాలి. అయోధ్య తర్వాత ప్రసిద్ధి చెందిన భద్రాచలం రాముల వారి ఆలయానికి కొన్ని కిలోమీటర్ల దూరంలోనే ఉన్న కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేయాలి. ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలని రాజ్యసభలో తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కులపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర గళం విప్పారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
01-08-2024



# మెరుపు వేగంతో పిడిఎస్‌యు – పివైఎల్ నాయకుల అసెంబ్లీ ముట్టడి

- బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి కనీసం 30% నిధులు కేటాయించాలి
- విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి
- పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్లను విడుదల చేయాలి








**టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :** విద్య రంగానికి బడ్జెట్లో నిధులు పెంచి కనీసం 30% నిధులు కేటాయించాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని , ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే జాబ్ క్యాలెండర్ ను విడుదల చేసి ఉద్యోగుల ఖాళీలపై అసెంబ్లీలో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యు – పివైఎల్‌ల ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడించారు. అసెంబ్లీ వద్ద ఐదు అంచల భద్రత వలయాలను ఛేదించుకొని మెరుపు వేగంతో ఒక్కసారిగా నినాదాలతో మెయిన్ గేట్ ముందు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్, పివైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు ఇందూరి సాగర్, పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్,లు మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్న విద్యారంగం మీద ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి కనీసం 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి కేవలం 7.36% నిధులు కేటాయించడం సిగ్గుచేటన్నారు. 2 లక్షల 97 వేలకోట్ల రూపాయల బడ్జెట్ లో కేవలం 21 వేల కోట్లు విద్యారంగానికి కేటాయించడం తీవ్రమైన నిర్లక్ష్యం అన్నారు. ఈ కేటాయింపులు కేవలం టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకే సరిపోవు అన్నారు. విద్యారంగానికి సరిపోయే నిధులు కేటాయించకుండా విద్యా కమిషన్ ఏర్పాటుచేసినా ఉపయోగం లేదన్నారు. బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులు కాంపిటేటివ్ పరీక్షలు వాయిదా వేయాలని ఆందోళన చేస్తా ఉంటే అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేడు త్వరలో జాబ్ క్యాలెండర్ ఇస్తామని దాటవేత ధోరణిని ప్రదర్శిస్తుందన్నారు. ఇది విద్యార్థులను, నిరుద్యోగులను తీవ్రమైన మోసం చేయడమే అన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు విద్యాశాఖకు ప్రత్యేకమైన మంత్రి లేకపోవడం సరి కాదన్నారు. దీంతో విద్యారంగ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వాటికి ప్రత్యేకమైన గ్రాంట్లు విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికను విద్యార్థులకు చెల్లించాలన్నారు.ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్, జన్నారపు రాజేశ్వర్, గడ్డం శ్యామ్, మస్తాన్, పి.వై.ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధరావత్ రవి, వనమాల సత్యం, పిడిఎస్‌యు, పి వై ఎల్ నాయకులు కంచనపల్లి శ్రీనివాస్, రానా ప్రతాప్, శ్రీనివాస్ సామా పాపయ్య, సంతోష్, కార్తీక్ సింహాద్రి, బండి రవి, పాపయ్య ఉమా శంకర్, వంశీ,రహీం, గణేష్, భరత్, వేణు తోపాటు వందమంది నాయకులను అరెస్టు చేసి హైదరాబాదు నగరంలో వివిధ పోలీస్ స్టేషనులకు తరలించారు.

## మట్టిదిబ్బలైన ఊళ్లు

(మొదటి పేజీ తరువాయి)..



విలయం నెత్తుటి మట్టి జ్ఞాపకాలనే మిగిల్చింది. అక్కడ ప్రకృతి వైపరీత్యంతో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్య బుధవారానికి 184కు చేరింది. 191 మంది జాడ తెలియడం లేదు. ఇప్పటికీ మృతుల సంఖ్య దాదాపుగా నిర్ధారణ అయిందని, అయితే గల్లంతయిన వారి పరిస్థితి ఏమిటీ? అనేది తమకు ఆందోళనకరంగా మారిందని వాయనాడ్ జిల్లా అధికారులు తెలిపారు. అక్కడ సహాయక చర్యలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ముఖ్యమంత్రి పినరయి విజయన్ మీడియాకు తెలిపారు. కేరళ భూమి ఇంతకు ముందెప్పుడూ ఇటువంటి విపత్తును ఎదుర్కొలేని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా హృదయ విదారక దృశ్యాలే కన్పిస్తున్నాయని తెలిపారు. బుధవారం ఆయన తిరువనంతపురంలో విలేకరులతో మాట్లాడారు. తనకు అందిన సమాచారం ప్రకారం 144 మృతదేహాలను కనుగొన్నారని, వీరిలో 79 మంది పురుషులు, 64 మంది మహిళలు , 43 మంది పిల్లలు ఉన్నారని వివరించారు. అయితే జాడ తెలియకుండా పోయిన వారి గురించి గాలింపు జరుగుతోందన్నారు. ప్రత్యేకించి ముందక్కల్, చూరాల్మాలా ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ ప్రాంతాలు మట్టిదిబ్బలు అయ్యాయని చెప్పారు. పెద్ద ఎత్తున చిక్కుపడ్డ వారిని కాపాడేందుకు సహాయక బృందాలు యత్నిస్తున్నాయని చెప్పారు. రెండు రోజుల సహాయక చర్యల క్రమంలో దాదాపు 1600 మందిని కాపాడినట్లు వివరించారు. అతి తక్కువ సమయంలో ఇంత మందిని సకాలంలో రక్షించగలగడం పూర్తి స్థాయి సమన్వయంతో సాధ్యం అయిందన్నారు. కొండచరియలు విరిగిపడుతూ వచ్చిన క్రమంలో 1386 మంది చిక్కుపడ్డారని, వారిని ఇళ్లల్లో నుంచి రక్షించినట్లు తెలిపారు. ఏడు సహాయక శిబిరాలకు పిల్లలను, మగవారిని ఆడవారిని హుటాహుటిన తరలించినట్లు చెప్పారు. మంగళవారం రాత్రి సైనిక దళాలు దాదాపు వేయి మందిని ముప్పు నుంచి రక్షించాయని రక్షణ శాఖ ప్రకటన వెలువరించింది. మంగళవారం తెల్లవారుజామున అంతా నిద్రలో ఉన్న దశలో కొండచరియలు వరుసగా విరిగి పడటం జరిగింది. దీనితోనే అత్యధికులు తప్పించుకోవడానికి వీల్లేకుండా పోయింది. దెబ్బతిన్న ప్రాంతాల్లో పరిస్థితిని గమనించేందుకు , సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు వైమానిక దళ హెలికాప్టర్లను రంగంలోకి దింపారు. పలు సహాయక బృందాల మధ్య సమన్వయానికి ఎప్పటికప్పుడు సంకేతాలు సందేశాలు వెలువరిస్తూ , వైమానిక దళం పర్యవేక్షణకు దిగింది. ఈ ప్రాంతంలో ఆర్మీ హెలికాప్టర్లు, సైన్యం పెద్ద ఎత్తున రంగంలోకి దిగింది. కొండచరియలు విరిగిపడటం, వరదలు సంభవించడంతో ఇక్కడి ప్రజలకు జల భూ సమాధి పరిస్థితి ఏర్పడింది. చుట్టూ మట్టిదిబ్బలు , భారీ ఎత్తున నీరు వచ్చి చేరడంతో దిగ్బంధంలోని బాధితులను రక్షించేందుకు ముందక్కల్ ప్రాంతంలో తాత్కాలిక వంతెనలను నిర్మించారు. వెదురుబొంగలు , తాళ్లతో నిర్మించిన ఈ బ్రిడ్జిలపైకి చిక్కుపడ్డ వారిని ముందుగా తరలించి తరువాత సహాయక శిబిరాలకు పంపించడం జరుగుతోంది. ఇక్కడి పొంగిపొర్లుతున్న నది మీదుగా ప్రజలను చిన్నపాటి పడవల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తీసుకువస్తున్నారు. ఓ వైపు సుడులు తిరుగున్న నదులు , ఇరుకైన వంతెనల మీదుగా జనం సురక్షిత ప్రాంతాలకు చేరడం అత్యంత క్లిష్ట ప్రక్రియ అవుతోంది. ప్రధాని మోడీ ఇక్కడి పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు స్వయంగా గమనిస్తున్నారని కేంద్ర మంత్రి జార్జి కురియన్ విలేకరులకు తెలిపారు.

## పార్టీ ఫిరాయింపులపై అధికార, ప్రతిపక్షాల మధ్య రగడ

(మొదటి పేజీ తరువాయి)..

నేను కేటీఆర్‌కు చెప్పాను. నేను చెప్పే మాట నిజమా..? కాదా..? సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి" అని రేవంత్ స్పష్టం చేశారు. ఈ క్రమంలో సభ వేడెక్కి గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో సభను స్పీకర్ ప్రసాద్‌కుమార్ పది నిమిషాల పాటు వాయిదా వేస్తున్నానంటూ ప్రకటించి వెళ్లిపోయారు. మధ్యాహ్నం 3:30 గంటలకు సభ తిరిగి ప్రారంభమైంది.

### బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన

%సభ తిరిగి ప్రారంభమైన తరువాత మాజీ మంత్రి సబితకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలంటూ బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను కోరుతూ ఆందోళనకు దిగారు. స్పీకర్ వెల్ వద్దకు వెళ్లి నిరసన చేపట్టారు. బీఆర్ఎస్ సభ్యుల నిరసనపై మంత్రి సీతక్క, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా గవర్నర్‌పై పాడి కౌశిక్‌రెడ్డి బూతులు మాట్లాడాడు. నన్ను కూడా మొన్న నాలెడ్జ్ లేదని అన్నాడు. నాకు క్షమాపణ చెప్పాడా? వాళ్ళకి ఒక రూల్, మాకు ఒక రూలా ? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక సార్లు మమ్మల్ని అవమానించారు. మా మైక్ కట్ చేసినా వెల్‌లోకి వెళ్ళలేదంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందనీ, ఇప్పుడు సభా మర్యాదలు మంటగలుపుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి తీరు విచారకరమని భట్టి వ్యాఖ్యానించారు. కాగా బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యే ద్రవ్యవినిమయ బిల్లును సభలో ఓటింగ్‌కు పెట్టి కాంగ్రెస్ సభ్యుల హర్షధ్వానాల మధ్య ఆమోదం తీసుకున్నారు.

### ఇరుపక్షాల మధ్య రభస

అంతకుముందు ద్రవ్యవినిమయ బిల్లుపై చర్చలో భాగంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు అన్నట్టుగా పరిస్థితులు మారాయి. "బడ్జెట్‌లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏది" అని కేటీఆర్ ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్‌లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్య వస్తుందన్నారని అన్నారు. ఏపీ %-% తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారనీ, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావనీ, ఉన్నవి పోతాయని చెప్పారని గుర్తు చేశారు. "బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదు" అని ప్రశ్నించారు. అయితే కేటీఆర్ ప్రసంగిస్తున్న సమయంలో మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు అడ్డుకోవడంతో సభలో సీన్ ఒక్కసారిగా మారిపోయింది. ఇచ్చిన హామీలు ఒక్కోటి నెరవేరుస్తామని మంత్రి సీతక్క చెప్పారు. ప్రజలు సంతప్తిగా ఉన్నారనీ, మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారనీ, కొంచెం ఓపికగా ఉండాలని మంత్రి తెలిపారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని, తాము కాదని కేటీఆర్ చెప్పారు. కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారనీ, బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదనీ, కాంగ్రెస్‌తోనే మార్పు సాధ్యమనే నమ్మకంతో ప్రజలు మమ్మల్ని గెలిపించారనీ, మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారంటూ మంత్రి శ్రీధర్ బాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఫార్మా సిటీ భూములు వెనక్కి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇందుకు కేటీఆర్ స్పందించి మాట్లాడుతూ మూసీని లండన్ చేస్తాం అంటున్నారు.. చేయండి. మూసీ సుందరీకరణను స్వాగతిస్తున్నాం. రూ.16వేల కోట్లతో మేము ప్రతిపాదనలు సిద్ధం చేశాం. కానీ ఇప్పుడు లక్షన్నర కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఎందుకు ప్రతిపాదన పెరిగిందో డీపీఆర్ సబ్మిట్ చేయాలి..?' అని అసెంబ్లీ వేదికగా కేటీఆర్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి మాట్లాడిన ప్రతి విషయంపైనా సీఎం రేవంత్‌రెడ్డి గట్టిగానే సమాధానమిచ్చారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కూడా రేవంత్ తీవ్ర విమర్శలు చేశారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చకు కేసీఆర్ రాకపోవడాన్ని తప్పుబట్టారు. కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతామన్నారనీ, నేను బుల్లెట్‌ప్రూఫ్ జాకెట్లు వేసుకుని వచ్చానని చెప్పారు. మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి మొన్న తొమ్మిదిన్నరకే వచ్చి సభలో కూర్చున్నారని చెప్పారు. రాజకీయ విషం చిమ్మడం మినహా బీఆర్ఎస్‌కు అసెంబ్లీ చర్చలపై ఆసక్తిలేదని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్‌ను కేటీఆర్.. రేవంత్ అంటూ ఏకవచనంతో పిలవడంతో కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం చెప్పారు. అప్పుడు కూడా రభస జరిగింది. దీంతో కేటీఆర్ సీఎంకు లేని బాధ మీకేందుకు అంటూ ప్రశ్నించారు. అయినా నేను ఆ పదాలను ఉపసంహరించుకుంటున్నానని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం రేవంత్, సబిత మధ్య రాజకీయ వివాదం తలెత్తడం గమన్హారం.

## తక్షణమే క్షమాపణ చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)..



కేటీఆర్

డిమాండ్ చేశారు.

### నేడు దిష్టిబొమ్మ దహనాలకు పిలుపు

సీనియర్ మహిళా శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దహనానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. 'తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉన్నదన్న కనీస సోయిలేకుండా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి తన స్థాయిని మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒకరూ ఖండించాల్సిన అవసరం ఉన్నది' అని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం ప్రజల మన్ననలు అందుకుంటూ ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతో, అనేక త్యాగాలతో ప్రజాసేవ చేస్తున్న ఇద్దరు సీనియర్ మహిళా సభ్యులపై అహంకారంతో రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆడబిడ్డలందరి మనసులను నొప్పించాయని, జీవితంలో ఎదగాలనుకుంటున్న ప్రతి ఆడబిడ్డకు ఆ వ్యాఖ్యలు అవమానకరమని కేటీఆర్ ధ్వజమెత్తారు.

## గవర్నర్‌గా జిష్ణుదేవ్ ప్రమాణ స్వీకారం..

(మొదటి పేజీ తరువాయి)..

యంగ్ అండ్ డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి, ఆయన సారథ్యంలోని మంత్రి వర్గానికి అభినందనలు. యువత సమాజానికి గొప్ప ఆస్తి. నాణ్యమైన విద్య, ఉపాధి అకాశాలు అందించడం వల్ల వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయవచ్చు" అని గవర్నర్ అన్నారు. రైతులకు రూ.2లక్షల మేర రుణాలు మాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం.. తనకు సంతోషం కలిగించిందని పేర్కొన్నారు.



## కేజ్రీవాల్, సిసోడియా, కవితల కస్టడీ పొడిగింపు



ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్‌సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ఆగస్టు 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.

## మహేష్ కోఆపరేటివ్ బ్యాంకులో ఇడి సోదాలు.. రూ.300 కోట్ల నిధులు గోల్ మాల్

**హైదరాబాద్:** మహేష్ కోఆపరేటివ్ బ్యాంకులో ఈడి సోదాలు చేపట్టింది. 300 కోట్ల రూపాయల నిధులు గోల్ మాల్ పై ఇడి కేసు నమోదు చేసింది. అనర్హులకి రుణాలు ఇచ్చారన్న ఆరోపణలపై ఇడి తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్ సిటీ పోలీస్ కేసు ఆధారంగా ఇడి విచారణ చేపడుతోంది. హైదరాబాద్ లోని ఆరు ప్రాంతాల్లో ఇడి సోదాలు నిర్వహిస్తోంది. మహేష్ బ్యాంకు చైర్మన్ రమేష్ కుమార్, ఎండి పురుషోత్తం దాస్ తో పాటు సిఇఒ డైరెక్టర్ల ఇండ్లలో సోదాలు చేపట్టింది. సోలిపురం వెంకట్ రెడ్డితో పాటు మరో ఇద్దరు పిల్లల సోదరుల ఇండ్లలో కూడా సోదాలు చేస్తున్నారు. రుణాల పేరుతో హవాలా ద్వారా డబ్బులు మళ్లించినట్టుగా ఇడి గుర్తించింది.




PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948189066